



TV3 CHANNEL

WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, మార్చి 30, 2025 | సంపుటి - 21 | సంచిక 193 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## టాప్ మెహందీ ఆర్టిస్ట్ పింకీ ఆత్మహత్య

**కుటుంబ కలహాలతోనేనని పోలీసుల అనుమానాలు**

టాప్ మెహందీ ఆర్టిస్ట్ పింకీ చున్నీతో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడిరది. స్థానికులు ఇచ్చిన సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసుల హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. సంవత్సరం క్రితం అమిష్ లోయాతో పింకి కోర్టు మ్యారేజ్ చేసుకున్నారు. అయితే కుటుంబ కలహాల కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియవచ్చింది.





వివరాలు 2లో..


## పది పేపర్ల తరలింపులో పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం

**జవాబు పత్రాలు డ్యామేజ్**
**ఆందోళనలో విద్యార్థులు.. తల్లిదండ్రులు**

ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. ఎక్కడో ఒకచోట కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో అధికారులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పదో తరగతి పరీక్షలకు సంబంధించిన సైన్స్ పేపర్ 1 ఆన్సర్ షీట్లను తరలించడంతో పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





వివరాలు 2లో..


## హఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠా

**బెట్టింగ్ నిర్వహిస్తున్న దంపతుల అరెస్ట్**

హైదరాబాద్‌లోని హఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠాను మియాపూర్ ఎస్ఓటి పోలీసులు బట్టబయలు చేశారు. ఫేక్ కంపెనీల పేరిట బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేసి, ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న భార్యభర్తలను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# ఛత్తీస్‌గడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**సుక్మా జిల్లా కెర్లాపాల్ సమీపంలో ఘటన**

## 16 మంది మావోయిస్టుల హతం

**భద్రతా బలగాలు.. మావోల మధ్య ఎదురుకాల్పులు • ఇద్దరు జవాన్లకు గాయాలు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

మావోయిస్టులకు కంచుకోటగా పేరొందిన చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో మరో భారీ ఎన్‌కౌంటర్ కలకలం రేపుతోంది. సుక్మా జిల్లా కెర్లాపాల్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 16మంది మావోయిస్టులు మృతి చెందగా ఇద్దరు జవాన్లకు గాయాలయ్యాయి. ఇటీవలి కాలంలో వరుస ఎన్‌కౌంటర్‌లతో దండకారణ్యం దద్దరిల్లుతోంది. సుక్మా జిల్లా గోగుండా-ఉప్పన్ పల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశమయ్యారనే పక్కా సమాచారంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. భద్రతాబలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో 16మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. అయితే ఇంకా ఎదురు కాల్పులు జరుగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నట్లు ఓ పోలీస్ అధికారులు తెలిపారు. ఎదురుకాల్పులు జరిగిన ప్రదేశంలో మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. అలాగే గాయపడ్డ ఇద్దరు జవాన్లను ఆస్పత్రికి తరలించారు. సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ పర్యవేక్షణలో భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టినట్లు తెలుస్తోంది.


2లో




## ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీయే

- కొడంగల్ ప్రజలు ఇచ్చిన శక్తితోనే పాలన
- వారి సమస్యలు తీర్చేందుకు ఎప్పుడూ సిద్ధమే
- ఇఫ్తార్ విందులో పాల్గొన్న సిఎం రేవంత్


వివరాలు 5లో..


## వడ్డీ రాయితీ గడువు పొడిగించాలి

**వరుసగా రెండ్రోజులు పండగలతో ఇబ్బందులు**

**ఇప్పటికే వేయికోట్లకు పైగా పన్ను వసూళ్లు**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆస్తి పన్నుపై 'వన్ -టైమ్ సెటిల్‌మెంట్'కు మరో రెండు రోజులే గడువు ఉంది. ఇప్పటికే వేయికోట్ల మేర పన్నులు వసూలైనట్లు పురపాలక శాఖ తెలిపింది. ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ కారణంగా ప్రజలు పండగ బిజీలో ఉన్నారని, మరో వారం రోజుల పాటు పొడిగించాలని పలువురు కోరుతున్నారు.

## సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

- దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ
- సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం
- నేడు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం
- పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి




## ఆపరేషన్ బ్రహ్మ..

- మయన్మార్‌లో వరుస భూకంపాలపై భారత్ సాయం అందచేత...
- భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు
- ఇప్పటికే వేయి దాటిన మృతుల సంఖ్య
- ముమ్మరంగా సహాయక చర్యలు



# హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం

**ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు సమయమూ ఆదా కావడమే ముఖ్యం**

**ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా నిర్మాణాలు | భూసేకరణకు వెనకాడకుండా రోడ్లు**

**అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 29(నినాదం):**

హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట భూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



## బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ రివర్స్‌గేర్

**అమిత్ షా ఎఫెక్ట్ ఉందని ప్రచారం**

**హైదరాబాద్, నినాదం:**
బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణ బీజేపీ రివర్స్ గేర్ వేసింది. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు అమల్లో ఉన్న 29 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది.





## హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

**సీఎం సుఖ్వీందర్ సమక్షంలో ఎంఓయూ**

**నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి**

**సిమ్లా, నినాదం:** తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రబుత్వం ఎంఓయూ కుదుర్చుకుంది.



# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం



**దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ**
**సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం**
**నేడు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం**
**పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**సూర్యాపేట,మార్చి29(నినాదం):**

సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడిరచారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు. అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేకపోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు. కొత్తగా జారీచేసే వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారులు 3.10 కోట్ల మంది అవుతారని అంచనా వేస్తున్నట్లు వెల్లడిరచారు. సన్న బియ్యాన్ని రాష్ట్ర అవసరాలకే వాడతాం. ఎఫ్‌సీఐకి ఇవ్వం. దొడ్డు బియ్యం మాత్రమే ఇస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.



# టాప్ మెహందీ ఆర్టిస్ట్ పింకీ ఆత్మహత్య

హైదరాబాద్, నినాదం:

టాప్ మెహందీ ఆర్టిస్ట్ పింకీ చున్నీతో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడిరది. స్థానికులు ఇచ్చిన సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసుల హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. సంవత్సరం క్రితం అమిష్ లోయాతో పింకి కోర్టు మ్యారేజ్ చేసుకున్నారు. అయితే కుటుంబ కలహాల కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియవచ్చింది. మరో ఘటన.. న్యూస్ లైన్ నిర్వాహకుడు యూట్యూబర్ శంకర్‌పై అంబర్‌పేట పోలీస స్టేషన్‌లో అత్యాచారం కేసు కేసు నమోదు అయింది. శంకర్ తనను ప్రేమ పెళ్లి పేరుతో మోసం చేశాడని, మాయ మాటలు చెప్పి అత్యాచారం చేశాడని ఓ మహిళ పిర్యాదు చేశారు. పెళ్లి చేసుకోమని అడిగినందుకు తనను బెదిరిస్తున్నాడంటూ ఆమె పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసింది. దీంతో శంకర్‌పె బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు శంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కోర్టులో హాజరు పరుస్తారు. కాగా నిజామాబాద్, ముబారక్ నగర్‌కు చెందిన బింగి కమల అనే మహిళ హత్య చేసుకుంది. పద్మ అనే మహిళతో గత 11 సంవత్సరాలుగా పరిచయం ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని పరస్థితిని సమీక్షించారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పద్మ పెద్ద కుమారుడు కమలను కారులో తీసుకెళ్లి హత్య చేసినట్టు పోలీసులు భావిస్తున్నారు. కమల మెడలో ఉన్న బంగారం దొంగిలించడానికి హత్య చేసినట్టు ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు. దాస్ నగర్ చెరువు దగ్గరలో ఉన్న చెట్ల పొదల్లో డెడ్ బాడీ దొరికింది. మృతురాలికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. పోసొలు దర్యాప్తు చేస్తున్నారు.

# పదో పేపర్ల తరలింపులో పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం



ఖమ్మం :

ముఖ్యమైన పరీక్షల్లో అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. ఎక్కడో ఒకచోట కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో అధికారులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పదో తరగతి పరీక్షలకు సంబంధించిన సైన్స్ పేపర్ 1 ఆన్సర్ షీట్లను తరలించడంతో పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీస జాగ్రత్తలు పాటించకుండా టెన్త్ పరీక్షల ఆన్సర్ పేపర్లు తరలిస్తుండటంతో అవి నలిగి పోయి డ్యామేజ్ అయ్యాయి. దీంతో పదో తరగతి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా, భద్రంగా తీసుకెళ్లాల్సిన పదో తరగతి ఆన్సర్ పేపర్లను చిత్తు కాగితాల మాదరిగా మూటగట్టి తీసుకెళ్లడం పట్ల విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన ప్రశ్నాపత్రాలను ఎంతో జాగ్రత్తగా తీసుకెళ్లాల్సి ఉండగా.. ఈ విధంగా పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని మండిపడుతున్నారు. తాము రాసిన ఆన్సర్ షీట్లు ఎక్కడ చిరిగిపోయాయో అని.. వాల్యూయేషన్ చేసే సమయంలో సిబ్బంది వీటిని ఏవిధంగా పరిగణలోకి తీసుకుంటారో అని, మార్కులు ఏ విధంగా వేస్తారో అని భయపడుతున్న పరిస్థితి. కారేపల్లిలో పదో తరగతి పరీక్షలు జరిగిన తర్వాత సైన్స్ పేపర్ 1కు సంబంధించి ఆన్సర్ పేపర్లను పోస్టల్ సిబ్బంది జాగ్రత్తగా ప్యాక్ చేసి తరలించాల్సి ఉంది. అయితే ఆన్సర్ పేపర్లను సరైన విధంగా ప్యాక్ చేయకుండా పేపర్లను తరలించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పరీక్షలు రాసిన విద్యార్థులు కూడా భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎగ్జామ్ పేపర్లను పోలీసు భద్రతతో తీసుకెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఇచ్చి, విద్యార్థుల చేత పరీక్షలు రాయిస్తారో.. అదే విధంగా పరీక్ష రాసిన పేపర్లను కూడా అంతే జాగ్రత్తగా తీసుకెళ్లాల్సి ఉంటుంది. కానీ ఆన్సర్ పేపర్లను తరలించడంతో విద్యాశాఖ అధికారులు, పోస్టల్ సిబ్బంది మాత్రం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. డ్యామేజ్ అయిన ఆన్సర్ పేపర్ల పరిస్థితి ఏంటి అని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

# భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠా

హైదరాబాద్ :

హైదరాబాద్‌లోని హఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠాను మియాపూర్ ఎస్‌ఓటి పోలీసులు బట్టబయలు చేశారు. ఫేక్ కంపెనీల పేరిట బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేసి, ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న భార్యభర్తలను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మాడిశెట్టి అజయ్, అతని భార్య సంధ్య కలిసి మూడు క్రికెట్ బెట్టింగ్ యాప్స్ ద్వారా భారీ స్థాయిలో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పోలీసులు వీరి అకౌంట్లను పరిశీలించగా, ఏకంగా 40 లక్షల రూపాయల విలువైన బెట్టింగ్ లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. పోలీసులు బెట్టింగ్ ముఠాను పట్టు-కునే క్రమంలో నిందితుల నుంచి రూ. 55,000 నగదు, బ్యాంక్ ఖాతాల్లో రూ.22 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.. అంతేకాకుండా.. మొత్తం 7 అకౌంట్లను గుర్తించారు. అజయ్ గతంలోనే నాలుగు సార్లు క్రికెట్ బెట్టింగ్ కేసుల్లో పట్టు-బడ్డాడు. అయినప్పటికీ, మరోసారి బెట్టింగ్ నిర్వహిస్తూ పోలీసులకు దొరికిపోయాడు. పోలీసులు ఈ బెట్టింగ్ ముఠాతో సంబంధమున్న ముగ్గురు ఫంటర్లను అదుపులోకి తీసుకుని, వారిని మియాపూర్ పోలీసులకు అప్పగించారు. హైదరాబాద్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ మాఫియా భారీగా విస్తరించిందని స్పష్టమవుతోంది. అధికారులు అలాంటి అక్రమ కార్యకలాపాలపై మరింత నిఘా ఉంచాలని కోరుతున్నారు.



# ఛత్తీస్‌గడ్‌లో భారీ ఎన్ కౌంటర్

కాగా ఆపరేషన్ కగార్ పేరిట హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్ కగార్ కొనసాగుతున్న క్రమంలో ఇటీవలి కాలంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో సుమారు 30మంది మావోయిస్టులు మృతి చెందారు.

**ఏప్రిల్ 4న బీజాపూర్ బంద్‌కు పిలుపు..**

ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను హతమార్చడాన్ని ఖండిస్తూ ఏప్రిల్ 4న బీజాపూర్ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. మావోయిస్టు పశ్చిమ బస్తర్ కమిటి అధికారి ప్రతినిధి మోహన్ పేరిట లేఖను విడుదల చేశారు. మూడు మాసాల్లో చత్తీస్‌ఘడ్‌లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో సుమారు వంద మంది మావోయిస్టులు మృతి చెందారని,ఇవన్నీ ప్రభుత్వ హత్యలని ఆయన పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ పోరాటం విషయంలో రాజీపడేది లేదంటూ, ఎన్‌కౌంటర్‌ల పేరుతో మావోయిస్టులను హత్య చేయడాన్ని ఖండిస్తూ ఏప్రిల్ 04న బీజాపూర్ బంద్ పాటించాలని ఆయన లేఖలో పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం



రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ రివర్స్‌గేర్

## అమిత్ షా ఎఫెక్ట్ ఉందని ప్రచారం

హైదరాబాద్, నినాదం:

బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణ బీజేపీ రివర్స్ గేర్ వేసింది. అయితే ఈ బిల్లు ఇప్పటికే శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు అమల్లో ఉన్న 29 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు 42శాంత రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టినపుడు బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించదని కొన్ని పార్టీలు ప్రచారం చేస్తున్నాయని.. అది తప్పుడు ప్రచారమని అసెంబ్లీలో బీసీ రిజర్వషన్ల బిల్లుపై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ నేతలు ఇప్పుడు మాట మారుస్తున్నారు. రాష్ట్ర బీజేపీ వైఖరి మార్చుకోవడం వెనక అమిత్ షా ఎఫెక్ట్ ఉందని ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ఢల్లీ వెళ్లిన రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. ఆ సమావేశంలో బీజేపీ కేంద్ర పార్టీ విధానానికి వ్యతిరేకంగా బీసీ బిల్లుకు ఎలా మద్దతు ప్రకటించారని అమిత్ షా ప్రశ్నించారని సమాచారం..తెలంగాణ బీజేపీ నేతలపై షా ఎఫెక్ట్ పడటంతో ముస్లింలను బీసీల్లో కలిపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లు రూపొందించడం తప్పని తెలంగాణ బీజేపీ నేతలు అభ్యంతరం తెలుపుతున్నారు. మొత్తానికి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో సంపూర్ణ మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ అమిత్ షా ఎఫెక్ట్‌తో ఇప్పుడు ఇరకాటంలో పడినట్లు కనిపిస్తోంది.

# హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు



తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ– 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. శనివారం ఆయన హిమాచల్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి.. విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు. థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు జల విద్యుత్ వ్యయం తక్కువగా ఉంటుందని భట్టి అన్నారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇక్కడ విద్యుత్ సరఫరా అధికంగా ఉండడమే ఒప్పందానికి కారణమన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుందని భట్టి తెలిపారు. తెలంగాణలో నిరంతర విద్యుత్‌కు అంతరాయం లేకుండా అసవరమైన మేరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రజలపై భారం పడకుండా కూడా జాగ్రత్తలు తీసుకున్నామని డిప్యూటి సిఎం భట్టి అన్నారు.

# వడ్డీ రాయితీ గడువు పొడిగించాలి

హైదరాబాద్, (నినాదం):

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆస్తి పన్నుపై 'వన్ –టైమ్ సెటిల్‌మెంట్'కు మరో రెండు రోజులే గడువు ఉంది. ఇప్పటికే వేయికోట్ల మేర పన్నులు వసూలైనట్లు పురపాలక శాఖ తెలిపింది. ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ కారణంగా ప్రజలు పండగ బిజీలో ఉన్నారని, మరో వారం రోజుల పాటు పొడిగించాలని పలువురు కోరుతున్నారు. గడువును ఏప్రిల్ మొదటి వారం వరకు పొడిగించాలని పలుచోట్ల వినతులు అందిస్తున్నారు. తమకు కలిసిన నేతల ముందు వివరిస్తున్నారు. ఈ నెల 31 వరకు పన్ను బకాయిలు చెల్లిస్తే 90శాతం వడ్డీ రాయితీ ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. జీహెచ్ఎంసీ తరహాలో ఆస్తి పన్నుపై వడ్డీలో 90శాతం రాయితీ ఇవ్వాలని పురపాలక శాఖ నిర్ణయించింది. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడంతో ఆస్తిపన్ను వసూళ్లు రూ.వెయ్యి కోట్లు దాటిందని రాష్ట్ర పురపాలక శాఖ తెలిపింది. రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కలిపి ఇప్పటివరకు రూ.1010 కోట్ల మేర ఆస్తిపన్ను వసూలైనట్లు అధికారికంగా వెల్లడిరచింది. మార్చి 31 నాటికి ఆస్తిపన్ను బకాయిలపై 10 శాతం వడ్డీ చెల్లించిన వారికి ఓటీఎస్ వర్తిస్తుందని పురపాలకశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో మార్చి 30, 31న సెలువులై నప్పటికీ ప్రజలు ఆస్తి పన్ను చెల్లించవచ్చని తెలిపింది. రెండు రోజుల్లో ఆస్తిపన్ను చెల్లించి వడ్డీపై 90శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలని పురపాలక శాఖ సూచించింది. ఈ రెండు రోజులు చెల్లింపులను తీసుకుంటామని అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

# బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలి

**నాడు బీసీలకు బీఆర్ఎస్ పెద్దపీట.. పలు ఉన్నత స్థానాలు**
**మోసం చేస్తే గుణపాఠం తప్పదు : కవిత**

హైదరాబాద్ :

బీసీల రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కామారెడ్డిలో శనివారం బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు. ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ తమ పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారని అన్నారు. కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని చెప్పారు. బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చామని గుర్తుచేశారు.

# ఆపరేషన్ బ్రహ్మ..

**న్యూఢిల్లీ,మార్చి29(నినాదం):**

మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగలల్చింది. మయన్మార్‌లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడిరచారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడిరచారు. శిథిలాల తొలగింపు తరవాత మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. బ్యాంకాక్ లో 10 మంది మరణించగా.. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. అయితే రెండు దేశాల్లో మరణాల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉన్నదని అమెరికా ఏజెన్సీ అంచనావేసింది. భూకంపం కారంణంగా కూలిన 30 అంతస్తుల భవంతి కింద మరో 43 మంది చిక్కుకుపోయారు. వీరిని వెలికి తీసేందుకు సహాయకచర్యలు జరుగుతున్నాయి. అయితే మయన్మార్‌లో భూకంపం సంభవించిన వెంటనే ప్రధాన నరేంద్ర మోదీ ఆ దేశాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే భారత్ నుంచి ఆ దేశానికి సహాయపు సామాగ్రిని విమానంలో పంపించారు. భూవిలయంతో వణికిపోయిన మయన్మార్‌ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి. శుక్రవారం అత్యంత తీవ్రతతో పలుసార్లు కంపించగా.. శనివారం కూడా ప్రకంపనలు వస్తున్నాయి. ఉదయం 11.53 సమయంలో 4.3తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి, తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు– భారత్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడిరచింది.

భూకంప బాధిత దేశాన్ని ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం తమవంతు సాయాన్ని పంపిస్తున్న సమయంలో తాజా ప్రకంపనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మయన్మార్‌లోని ఓ ప్రాంతంలో భూకంపం తర్వాత భూమిలో నుంచి నీళ్లు ఉబికి వస్తుండటం విస్మయానికి గురిచేసింది. ఒక్కోసారి వందల అడుగులు బోరు వేసినా దొరకని నీళ్లు భూకంపం దెబ్బకు పొంగుకుంటూ వస్తున్నాయని ఈ వీడియో చూసిన వాళ్లంతా నోరెళ్లబెట్టారు. అయితే.. భూకంపం వల్ల వాటర్ లైన్స్ పగిలిపోయి ఇలా అయి ఉండొచ్చని.. అంతేతప్ప ఇవి భూమి లోపల నుంచి వస్తున్న నీళ్లు కావని ఎక్కువ మంది నెటిజన్లు అభిప్రాయపడ్డారు. భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా భూకంపాలు సంభవిస్తుంటాయి. నేపాల్, టిబెట్, భూటాన్, చైనాలోని ఎత్తైన ప్రాంతాలపై దీని ప్రభావం ఉంటుంది. భవిష్యత్‌లోనూ భూకంప ప్రమాదాలు పొంచి ఉన్నాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. పలుచోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు కుప్పకూలాయి. మండాలెలో ఇర్రవడ్డీ నదిపై ఉన్న అతి పురాతన అవా బ్రిడ్జి కూలిపోయింది. ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్, థాయ్‌లాండ్‌లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే భారత్.. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు–, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని కూడా పంపించింది. అటు–అమెరికా, ఇండోనేషియా, చైనాలు కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి.




# విశ్వావసు ఉగాదికి స్వాగతం !

యుగం ఆరంభం కనుక ఉగాది అన్న అనర్థంలో కొత్త సంవత్సరానికి ఉగాది అని పిలుచుకోవడం పరిపాటి అయ్యింది. మన తిథి, వార, నక్షత్రాలు, గణాలు అన్నీ కూడా ఉగాదితోనే మొదలవుతాయి. అందుకే తెలుగువారికి ఉగాది చాలా ప్రత్యేకమైన పండగ అని చెప్పవచ్చు. చైత్రశుక్ల పాడ్యమినాడు విశాలవిశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపుకుంటామని అంటారు. ఈ విశ్వావసునామ సవంత్సరం.మొత్తంగా 60 వసంతాలు ఉంటాయి. ప్రభవతో మొదలై 60 ఏళ్ల తర్వాత మళ్లీ ప్రభవ వస్తుంది. ప్రస్తుతం మనం విశ్వావసులోకి ప్రవేశిస్తున్నాం. ఉగాది అంటే యుగారంభం అని పురాణ ప్రవచనం. మనకు కొత్త వత్సరం ఉగాదితోనే ప్రారంభం అవుతుంది. బ్రహ్మదేవుడు ఇదే రోజున విశ్వాన్ని సృష్టించాడని పురాణోక్తి. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడు.. అంటే ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణ ఐతిహ్యం. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావ తారి విష్ణువు వేదాలను బ్రహ్మకు అప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందన్న పురాణ ప్రచారం కూడా ఉంది. ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగిలించి మానవాళిలో నూతనాశయాలను అంకురింప చేసే శుభదినం ఉగాదిని చూడాలి. శిశిర ఋతువు ఆకురాలు కాలం. శిశిరం తరువాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. కోయిలలు కుహూకుహూ అని పాడుతాయి.ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది అని చెప్పాలి. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. అయితే ద్వాదశ రాసులు ఎలా ఉన్నా ఉగాది నుంచి అంతా మంచే జరుగాలని కోరుకుంటూ ముందుకు సాగడం ఆనవాయితీగా వస్తోంది. చైత్ర శుక్ల పాడ్యమి రోజున బ్రహ్మదేవుడు తన సృష్టి ముగించాడనీ, అదే యుగారంభమనీ చెబుతారు. అయితే, ఆ రోజునే సృష్టి ప్రారంభమయిందనీ అందుకే ఆ రోజు యుగాదిగా పరిగణన పొందిందనీ అంటారు. ఉగస్య ఆది అనేదే ఉగాది. ఉగ అనగా నక్షత్ర గమనం.జన్మ ఆయుష్షు అని అర్థాలు. వీటికి 'ఆది' అనగా మొదలు ఉగాది. అనగా ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం యుగం సంవత్సరం కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. ఉగాది వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయంకాలాది త్రికాలములకు ఉషాదేవత యే మాతృస్వరూపం. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంక రిస్తారు. తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.. విశ్వావసు నామ సంవత్సరం ఆదివారం నాడు వస్తోంది. కాబట్టి రాజు సూర్యుడుగా పరిగణించాలి. సూర్యుడు మేషరాశిలోకి సంక్రమించే వారాన్ని బట్టి మంత్రిని, సింహరాశిలోకి ప్రవేశించే వారం ఆధారంగా సేనాధిపతిని, కర్కాటక సంక్రమణం చేసే వారాన్ని బట్టి సస్యాధిపతిని, ధనూరాశిలోకి వచ్చే వారం ఆధారంగా ధాన్యాధిపతిని, మిథున సంక్రమణ జరిగే వారాధిపతిని అర్ఘాధిపతిగా, తులలో ప్రవేశించే రోజును బట్టి రసాధిపతిని, మకరరాశిలో ప్రవేశించే వారం ఆధారంగా నీరసాధిపతిని.. ఇలా నవ నాయకులను నిర్ణయిస్తారు. సూర్యుడు.. ఆరుద్ర నక్షత్రంలోకి ప్రవేశించే వారం అధిపతి ఆధారంగా మేఘాధిపతిని నిర్ణయిస్తారు. నవనాయకులను బట్టి.. సంవత్సర ఫలితాలను పంచాగకర్తలు అంచనా వేస్తారు. సంవత్సరాది ఏ వారం వస్తుందో.. ఆ వారానికి అధిపతిని రాజుగా నిర్ణయిస్తారు. రాజు, మంత్రి, సేనాధిపతి పరిపాలనను నిర్ణయిస్తారు. సస్యాధిపతిని బట్టి వర్షపాతం, ధాన్యాధిపతిని బట్టి ధాన్యవృద్ధి, అర్ఘాధిపతిని ఆధారంగా నవ్వులు, మినుములు మొదలైన వాటి దిగుబడి, మేఘాధిపతి ఆధారంగా వర్షాలు, పంటలు ధరలు, రసాధిపతిని బట్టి పులుపు, చేదు మొదలైన పదార్థాల ధరల హెచ్చుతగ్గులు నిర్ణయిస్తారు. ఉగాది అంటేనే రానున్నకాలానికి విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కాలచక్ర పరిభ్రమణం ఆధారంగా నవనాయకుల నిర్ణయం జరుగుతుంది. ఆ విశేషాలను జ్యోతిష శాస్త్రం తెలియ జేస్తుంది. ప్రతి సంవత్సరానికీ రాజు, మంత్రి, సేనాధిపతి, సస్యాధిపతి, ధాన్యాధిపతి, అర్ఘ్యాధిపతి, మేఘాధిపతి, రసాధిపతి, నీరసాధిపతి అని తొమ్మిదిమంది నాయకులు ఉంటారు. వీరినే నవనాయకులు అంటారు. ఇక ఇళ్లలో కూడా పంచాంగానికి పూజలు చేయడం కూడా ఆనవాయితీగానే వస్తోంది. చంద్రుడి నక్షత్ర యోగాన్ని అనుసరించి చాంద్రమానం, సూర్య సంక్రమణాల ప్రకారం సౌరమానం, గురూదయాన్ని ఆధారంగా చేసుకొని బార్హస్పత్య మానం లెక్కిస్తారు. ఎవరి పరంపరాగతమైన, ప్రాంతాను సౌర మానాలు వారికి ప్రమాణాలు. ఇందులో వైరుధ్యాలేమీ లేవు. గణనలో విభిన్నత్వం ఉన్నా ఫలాల్లో, పంచాంగాల పద్ధతుల్లో పెద్దగా భేదమేదీ ఉండదు. ఈ పండగ రోజంతా కొత్త వాతావరణం స్ఫురిస్తూ ఉంటుంది. నూతనశోభ సర్వత్రా వెల్లి విరుస్తుంది. ప్రకృతిలోని చెట్టు, పుట్ట అంతా ఆనంద మయంగా, ఆహ్లాదకరంగా కనిపిస్తుంది. అలాంటి శుభవేళ మానవాళి అంతా ప్రకృతి పులకింతకు అనుగుణంగా మధురానుభూతులను పరస్పరం పంచుకోవాలన్న ఓ మహత్తర సమసమాజ స్థాపన లక్ష్యం ఉగాది పండగ వెనుక దాగి ఉంది. శాలివాహన చక్రవర్తి చైత్రశుక్లపాడ్యమి నాడే పట్టాభి షిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం.

## ఆదిత్యహృదయ పఠనం

# ఆరోగ్యకరం



**పంచాంగ శ్రవణంతో కాలగతుల వెల్లడి**

**ఏ మతంలో లేనన్ని పండగలు ఆచారాలు హిందూ సంప్రదాయంలో ఉన్నాయి. ఉగాది అనగానే ముందుగా స్ఫురణకు వచ్చేది పంచాంగ శ్రవణం. పండగ రోజు సాయంత్రం దేవాలయాల్లో జరిగే పురాణ శ్రవణం వినడం వల్ల కూడా సామాజిక సమభావన స్ఫూర్తి కలుగుతుంది. ఇక తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలు- అనే అయిదు అంగాలను జ్యోతిషశాస్త్ర రీత్యా గణించిన గ్రంథమే 'పంచాంగం'. సంవత్సర ఆరంభంలో గ్రహ, నక్షత్ర, వారాదులు అనుసరించి కాలగమనాన్ని తెలుసుకోవడమే పంచాంగ శ్రవణం.**

నక్షత్రాది స్మరణ కాల సంకీర్తన ఉంటుంది. అనునిత్యం ఈ సంప్రదాయాన్ని పాటించడం వల్ల, ఆ రోజుకు సంబంధించిన కాలభాగాలు జ్ఞప్తిలో ఉంటాయి. ఉగాదినాడు నూతన సంవత్సర ఆరంభాన్ని కాలస్వరూపుడైన భగవంతుడి ఆరాధనతో పవిత్రంగా ఆచరించడం భారతీయుల సంప్రదాయం. వివిధ వ్యాధులు దాడి చేస్తున్న క్రమంలో ఉగాది రోజు ఆదిత్యహృదయ పఠనం మంచిదని ఆర్యోక్తి. ఈ యేడు విశ్వాసవసు ఆదివారం రావడం,రాజు సూర్యుడు కావడం వల్ల సూర్యారాధన మంచిదని పండితులు చెబుతున్నారు. ఇది మనిషిలో శక్తికి కారణమవుతుందన్నారు. సూర్యోదయంతో మన ఉగాది ప్రారంభం రోజు ఆదిత్యహృదయ పఠనం మంచిదని పెద్దల ఉవాచ. ఉత్సాహం, ఆశాభావం, దేశహిత కాంక్షతో నూతన వత్సర విశ్వావసును స్వాగతిద్దాం. సమస్త ప్రాణికోటికి జీవన శక్తిని, ఆరోగ్య భాగ్యాన్ని ప్రసాదించే ప్రత్యక్ష దైవం సూర్యనారాయణుడు. ఆయనకు రవి, భాస్కరుడు, దినమణి, దివాకరుడు, ఆదిత్యుడు ఇలా అనేక పేర్లు ఉన్నాయి. అవన్నీ సూర్యుడి ప్రాభవాన్ని తెలియజేస్తాయి. సూర్య మహిమను 31 శ్లోకాల్లో 'ఆదిత్య హృదయం' పేరిట వాల్మీకి మనకు అందజేశారు. ఇది రామాయణం 'యుద్ధకాండ'లో ఉంది. రామ రావణ యుద్ధాన్ని ఆకాశం నుంచి దేవతలు, మహర్షులు, గంధర్వులు ఉత్కంఠగా చూస్తుంటారు. వారిలో అగస్త్య మహర్షి ఉంటాడు.

**తపోశక్తితో పరమేశ్వరుడి అనుగ్రహం పొందిన రావణుణ్ని సంహరించడం ఎలా అని ఆలోచిస్తూ రాముడి వద్దకు వెళతాడు.**

వెళ్ళి ఆదిత్య హృదయాన్ని ఉపదేశించడంతో, దాన్ని రాముడు పఠించి యుద్ధంలో విజయం సాధిస్తాడు. శాస్త్ర విధిని అనుసరించి ముందురోజే శుభ్రం చేసుకున్న గృహాన్ని మామిడి తోరణాలు, రంగవల్లులు, పసుపు గుమ్మాలతో అలంకరించడం సంప్రదాయం. బ్రాహ్మీ ముహూర్తంలో అభ్యంగన స్నానం చేసి గణపతిని, ఇష్టదేవతను పూజించాలి. వాణీ హిరణ్యగర్భ ధ(సరస్వతి, బ్రహ్మ)లు, లక్ష్మీ నారాయణులు, ఉమా మహేశ్వరులతో పాటు దిక్పాల కులను, నవగ్రహాలను యథాశక్తి అర్చించాలి. సంవత్సరం, పగలు, రాత్రి, పక్షం, మాసం, అయనం, యుగం, కల్పం... వీటన్నింటికీ పేర్లు, లక్షణాలు ఉన్నాయి. వీటి పరిజ్ఞానమే సంస్కృతి సంబంధ వారసత్వంగా భారతీయులందరి కర్తవ్యం. ఈ కర్తవ్య పాలనలో ఉగాది ఒక మధుర ఘట్టం. పంచాంగ శ్రవణ అనంతరం ఉగాది పచ్చడిని నివేదించి, ప్రసాదంగా స్వీకరించడం విధి. వేప పూత, మామిడి, బెల్లం దీని ప్రధాన ద్రవ్యాలు అని శాస్త్రం చెబుతోంది. కాలం ఎటువంటివాటిని సూచించినా సంకల్ప బలం, సత్కర్మ ఆచరణ, సద్భావనతో సవరించుకోగలం అనే చక్కటి విషయాన్ని పలు ధార్మిక, జ్యోతిష గ్రంథాలు చెబుతున్నాయి.

**వేర్వేరు ప్రాంతాల్లో ఉగాది ద్రావిడుల నుంచి మారాఠీలకు చేరిక**

భారతీయ పండగల పరమార్థమే వేరు. కాలమానం ప్రకారం, ప్రకృతికి దగ్గరగా పండగల పరమార్థం ఉంటుంది.ఉగాది పండుగను ద్రావిడ భాషలు మాట్లాడే ప్రజలు మరాఠీ ప్రాంతానికి వ్యాప్తి చేసారు. అక్కడ ఈ పండుగ గుడిపడ్వాగా పేరుపొందింది. హిందువులకు అత్యంత శ్రేష్ఠమైన ఈ ఉగాది ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విశేషంగా జరుపుకుంటారు. ఆంధ్ర, కర్ణాటకల్లో ఉగాదిగా పరిగణిస్తే మహారాష్ట్రలో 'గుడిపాడ్వా' పేరుతో పిలుస్తారు. తమిళులు 'పుత్తాండు' అనే పేరుతో, మలయాళీలు 'విషు' అనే పేరుతోను, సిక్కులు 'వైశాఖీ' గానూ, బెంగాలీలు 'పొయ్‌లా బైశాఖ్' గానూ జరుపుకుంటారు. అయితే పండుగను నిర్వహించడంలో పెద్దగా తేడాలు లేవనే చెప్పవచ్చును.ఉగాది రోజున పంచాంగ శ్రవణం జరుపుట ఆనవాయితీగా వస్తుంది.ఆ సంవత్సరంలోని మంచి చెడులను, కందాయ ఫలాలను, ఆదాయ ఫలాయాలను, స్థూలంగా తమ భావిజీవిత క్రమం తెలుసుకొని దాని కనుగుణమైన నిర్ణయాలు తీసుకోవటానికి ఇష్టత చూపుతారు.ఇట్లు ఉగాది పండుగను జరుపుకుంటారు. ఉగాది సంప్రదాయాను సారంగా రైతులను గౌరవించే వేడుకగా చెప్పడం జరిగింది. రైతులతో పాటుగా తెలుగు వారు ప్రతిఒక్కరు కూడా తమదిగా భావించే పండుగ ఉగాది పర్వదినం. ఇక పోతే కాలానుగుణంగా పరిశీలిస్తే వసంత ఆగమనానికి, కొత్త చివుళ్లకు సంకేతంగా చెప్పుకోవాలి. ఉగాది నుంచే వసంతోత్సవాలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. అంతేగాక ప్రకృతికి సంబంధం కూడా దాగి ఉంటుంది. మన సంప్రదాయం, పండగల వెనుక పరమార్థం తప్పకుండా ఉంటుంది. అంతేగాకుండా ప్రతి పండగ వెనకా ఓ సామాజిక చైతన్యం కూడా కనిపిస్తుంది. ఉగాది పండగ ఉత్సాహ, ఉల్లాస భరిత వాతావ రణంలో జరుపుకునే చేదుతీపిల కలయిక. కొత్తచిగుర్లు వేస్తున్న తరుణమిది.

**వసంతాన్ని స్వాగతిస్తూ సర్వత్రా ఆనందమయ సుఖజీవనాన్ని కలిసి కట్టుగా గడపాలన్నది ఉగాది లక్ష్యం. సంవత్సరానికి ఆరు ఋతువులుగా కాలమానాన్ని వెల్లడిస్తోంది..**

నాటి ఋషులు కాలమానాన్ని తొమ్మిది విధాలుగా విభజించారు. ప్రస్తుతం అయిదు కాలమానాలే ప్రాచుర్యంలో ఉన్నాయి. వాటిలో చాంద్రమాన, సూర్య మానాలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. సూర్య, చంద్రుల సంచారాన్ని బట్టి ఈ మానాలు ఏర్పడ్డాయి. కాలక్రమంలో యుగాది అనే మాట ఉగాదిగా ప్రాచుర్యం పొందింది. 'ఉగం' అంటే నక్షత్ర సంచారం. అది మొదటి నక్షత్రమైన అశ్వినితో ప్రారంభమవుతుంది. శ్రీ విష్ణోత్తర పురాణాన్ని అనుసరించి... భూమధ్య రేఖ పైనుంచి చైత్ర శుక్ర పాడ్యమి అశ్విని నక్షత్రంలో సూర్యుడు ఉదయించాడు. అదే యుగా రంభం అని వేద, పురాణాలు చెప్పాయి. చాంద్రమానాన్ని అనుసరించేవారు తెలుగువారు, కన్నడిగులు, మహారాష్ట్ర వాసులు, మరికొన్ని ప్రాంతాలవారు ఈ రోజును ఉగాది సంవత్సరాదిగా పండుగ జరుపు కొంటున్నారు. ఆ రోజునే వసంత ఋతువు ప్రారంభం కావడం సంవత్సరాదికి మరో విశేషం. కొత్త సంవత్సరం ఆరంభమైనప్పుడు... దాన్ని ఎలా పాటించాలో కూడా ఆనాడే ఋషులు నిర్ణయించారు. విధి విధానాలను స్పష్టంగా చెప్పారు. ఆ ప్రకారం... ప్రాతఃకాలంలో తైలాభ్యంగన స్నానం చెయ్యాలి. దైవాన్ని ఆరాధించే సమయంలో నూతన పంచాంగాన్ని పూజించాలి. ఉగాది పచ్చడి నివేదించాలి.ఆయుర్వేద పరంగా ఇది గొప్ప ఔషధం. దీని వల్ల ఏడాది కాలం వాత, పిత్త, కఫ దోషాలు దరి చేరవని ఆయుర్వేదం చెబుతోంది. ఇంట్లో కానీ, దేవాలయాలలో కానీ పంచాగ శ్రవణం చేయాలి. మిగిలిన పండగలకన్నా ఉగాది ఎంతో ప్రత్యేకమైంది. సాధారణంగా పర్వదినాలన్నీ ఏదో ఒక దేవత లేదా దేవుడి పూజలకి సంబంధించి ఉంటాయి. ఉగాది ఇందుకు పూర్తి భిన్నంగా ఉంటుంది.

**ఉగాది మనిషి జీవనంలో కీలకంగా, మూలకంగా ఆవిర్భవించింది. అంతేకాదు ఈ పర్వదినం పునరుజ్జీవనానికి సంకేతం.**

అప్పటివరకు మోడుబారిన చెట్లు, తీగెలు ఉగాది రాకతో మళ్లీ చిగురించి పూలు, కాయలతో కళకళలాడినట్లు కష్టనష్టాలతో కుంగిపోతున్న మనిషి జీవితం ధైర్యంతో, ఆశతో ముందుకుసాగాలనే సందేశాన్ని అందిస్తుంది. సంవత్సరం తొలిరోజున ప్రతివ్యక్తీ శుభమే కలగాలని కోరుకుంటూ నిష్కల్మష హృదయంతో, ఆనంద పరవశ భావంతో ఉండటం సహజం. అలాంటి సంతోషవేళ తీసుకునే నిర్ణయం కూడా మంచి నిర్ణయమే అవుతుంది. షడ్రుచులు, పంచాంగ శ్రవణం, తీపివంటకాలు ఇవన్నీ కూడా మన బాధలను మరచి జీవితాన్ని కొత్తగా ఆరంభించ డానికి కొత్తగా ఆలోచించడానికి దోహదపడే చర్యలుగా గుర్తించాలి.ఈ సద్భావన ఉద్భవానికి పంచాంగ శ్రవణం దోహదం చేస్తుంది. కొత్త సంవత్సరం అంటే మనమంతా ఇక కొత్తగా ముందుకు సాగాలని అనుకోవడం. అలా ప్లవనామ సంవత్సరం అందరికీ శుభఫలితాలు ఇవ్వాలని కోరుకుందాం. మార్పు కోరుకునే సందర్భంలో అంతా కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని కోరుకోవడం సహజం.

## ఉగాది పచ్చడిలో

# ఔషధ గుణాలు

### షడ్రుచుల్లో ఔషధ ప్రభావం

ఉగాది పచ్చడిలో ఉపయోగించే పదార్థాలన్నీ ఆరోగ్య పరిరక్షణకు ఉపయుక్తమయ్యే దివ్య ఔషధాలే. ఉగాది అనగానే పచ్చడి గుర్తుకు రావటం అతి సహజం. ఈ పచ్చడిలో ఉండే షడ్రుచులు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. అలాగే ఔషధ గుణాలూ ఉన్నాయి. ఉగాది పచ్చడి సేవనం వల్ల ఆరోగ్యం బాగుంటుందని నమ్మకం. ఉగాది రోజు మనం తినే ఆహారంలో షడ్రుచులు ఉంటాయి. వీటిలో ఏది లేకున్నా ఉగాది పచ్చడి సంపూర్ణం కాదు. ఆరోగ్యం పరిపుష్టం కోసమే ఇలా పెట్టారని పెద్దలు ఏనాడో చెప్పారు. మనశరీరం ఓ పద్ధతి ప్రకారం నిర్మితమై ఉంటుంది. ఉగాది ఆరోగ్యకరమైన పండగానే చెప్పుకోవాలి. శక్తి పెరుగుతుందని అంటున్నారు. ఉగాది రోజున చేసే ఉగాది పచ్చడిలో అన్నీ ఆరోగ్య లక్షణాలు ఉంటాయి. తీపి, చేదు, వగరు, ఉప్పు, కారం, పులుపుల మేళవింపుతో చేసే ఈ పచ్చడి అందించే రుచుల్లో దాగివున్న ఆరోగ్య రహస్యాలు ఉన్నాయని వైద్యులు సూత్రీకరిస్తారు. ఈ పచ్చడి కోసం నోరూరని తెలుగువారు ఉండరు. ఆయుర్వేదం ప్రకారం షడ్రుచులు మధుర, ఆమ్ల, లవణ, ఉప్పు, కటు, తిక్త రసాలు. మధుర రసం అంటే తీపి కూడా శరీరానికి అవసరం. ఇది వాతాన్ని తగ్గిస్తుంది, అవయవాలకు శక్తినిస్తుంది. శరీరానికి బలం, వర్ణం ఇస్తుంది. పైత్యం, దప్పికలను తగ్గిస్తుంది. చర్మానికి, కంఠానికి మృదుత్వాన్నిస్తుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కొవ్వు తద్వారా బరువును పెంచుతుంది. అధిక నిద్రకు దారితీస్తుంది. చర్మ సమస్యలు, క్రిములు పెరుగుతాయి. కఫాన్ని పెంచుతుంది. ఆమ్ల రసం అంటే పులుపు నోటిలో లాలాజలాన్ని పెంచుతుంది. ఆహారానికి రుచిని, శరీర పుష్టిని ఇస్తుంది. వాత, కఫాలను తగ్గిస్తుంది. శరీర బరువును నియంత్రిస్తుంది. మానసికోల్లాసాన్ని ఇస్తుంది. లవణ రసం చాలా తక్కువ ప్రమాణంలో తీసుకోవాలి. కణజాల పనితీరుకు లవణం అవసరం. జ్వరం, వడదెబ్బలు రాకుండా నివారిస్తుంది.

# భద్రాద్రి రామయ్య బ్రహ్మోత్సవాలకు సర్వం సన్నద్ధం

**అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుమల తర్వాత రాష్ట్రంలో ఆరు పెద్ద దేవాలయాలు ఉండేవి... అవి దేవాదాయ శాఖచే 6ఏ టెంపుల్స్ గా గుర్తింపు పొందాయి. శ్రీశైలం, అన్నవరం, ద్వారకా తిరుమల, విజయ వాడ కనక దుర్గమ్మ, భద్రాచలం, వేములవాడ దేవాలయాలను 6ఏ టెంపుల్స్ అని పిలిచే వారు. 6ఏ అంటే ఆరు ఏ గ్రేడ్ టెంపుల్స్ అని అర్థం. రాష్ట్ర విభజన తర్వాత ఈ ఆరు ఏ గ్రేడ్ టెంపుల్స్ లో వేములవాడ, భద్రాచలం తెలంగాణ లోకి రావడం జరిగింది.**



తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా, భద్రాచలం మండలం లోని రెవెన్యూ గ్రామం భద్రాచలం. ఇక్కడ భక్త రామదాసు నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానము కలిగిన గోదావరి నది దక్షిణ తీర పుణ్యక్షేత్రం. దీనిని భద్రాద్రి, శ్రీరామ దివ్యక్షేత్రం అనే పేర్లుతో కూడా పిలుస్తారు. పూర్వపు జిల్లా కేంద్రమైన ఖమ్మం పట్టణానికి 105 కి.మీ.ల దూరంలో ఉంది.

**పూర్వం భద్రుడు అను భక్తుడు శ్రీ రాముడుకి తపస్సు చేసి, తను ఒక కొండగా మారి తనపై శ్రీ రాముడు వెలసే విధంగా వరం పొందాడని అంటారు. ఆ కొండకు భద్రుడు పేరు మీద భద్రగిరి అని తరువాతి కాలంలో ఆ పట్టణానికి భద్రాచలం (భద్ర + అచలం) అని పేరు స్థిర పడింది.**

గోల్కొండ నవాబు అబుల్ హసన్ తానీషా పాలనా కాలంలో భద్రాచల ప్రాంతానికి తహశీల్దారుగా కంచెర్ల గోపన్న పని చేసే వాడు. ఇక్కడికి సమీపంలోని నేలకొండపల్లి గ్రామానికి చెందిన గోపన్న శ్రీరామ భక్తుడు. తాను ప్రజల నుండి వసూలు చేసిన పన్ను (6 లక్షల రూపాయలు) సొమ్మును ప్రభుత్వా నికి జమ చెయ్యకుండా,1645 – 1680 మధ్య కాలంలో భద్రగిరిపై శ్రీ రాముడు వెలసిన ప్రదేశ మందు రామాలయాన్ని నిర్మించాడు. సీతా రామచంద్ర స్వాములకు రకరకాల నగలు – చింతాకు పతకం, పచ్చల పతకం మొదలైనవి చేయించాడు.

**ఆ సొమ్ము విషయమై తానీషా గోపన్నను గోల్కొండ కోటలో బంధించగా, ఆ చెరసాల నుండి తనను విముక్తి చెయ్యమని రామున్ణి గోపన్న ప్రార్థించాడు. ఆ సందర్భంలో రామునిపై రచించి, పాడిన పాటలే రామదాసు కీర్తనలుగా ప్రసిద్ధి చెందాయి. గోపన్న కీర్తనలకు తన్మయత్వం చెందిన రాముడు, దేవాలయ నిర్మాణానికి ఉపయోగిం చిన ప్రభుత్వ సొమ్మును తానీషాకు చెల్లించి, గోపన్నకు చెరసాల నుండి విముక్తి ప్రసాదించాడని ఐతిహ్యం. అలా కంచెర్ల గోపన్నకు రామదాసు అనే పేరు వచ్చింది.**

దేవాలయ మందు సీతా, లక్ష్మణ, హనుమంత సమేతంగా శ్రీరామ చంద్రుడు ఇక్కడ అత్మారాముని రూపంలో కొలువు తీరి ఉన్నాడు. సీత, రాముని తొడపై కూర్చొని ఉన్నట్లు ఇక్కడి విగ్రహాలు చెక్కబడి ఉన్నాయి. మరే దేవస్థానంలోనూ లేని ప్రత్యేకత ఇది. ప్రతి సంవత్సరం శ్రీరామ నవమికి వైభవంగా జరిగే సీతారామ కళ్యాణ ఉత్సవానికి అశేష ప్రజానీకం వస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కళ్యాణోత్స వానికి ముత్యపు తలంబ్రాలు, పట్టు వస్త్రాలు పంపించడం సాంప్రదాయం. ఇక్కడ శ్రీరామ పట్టాభిషేకం వైభవంగా జరుగుతుంది. రామదాసు చేయించిన వివిధరకాల నగలు దేవస్థానపు ప్రదర్శన శాలలో ప్రదర్శనకు ఉంచారు. భధ్రాచలం లోని శ్రీరాముడిని వైకుంఠ రాముడు అని అంటారు. ఇక్కడి రాముడు వైకుంఠమునకు వెళ్ళిన తరువాత మరల భూమి మీదకి వచ్చి, తన భక్తుడైన భద్రుడి కోరిక తీర్చి భద్ర పర్వతంపై నిలిచాడు.

**భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరామ నవమి కల్యాణ బ్రహ్మోత్సవాల సందడి మొదలైంది. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి ఆదివారం నుండి చైత్ర శుద్ధ పూర్ణిమ శనివారం వరకు 30-03-2025 నుండి 12-04-2025 వరకు వసంత పక్ష ప్రయుక్త నవాహ్నిక శ్రీరామ నవమీ తిరుకళ్యాణ బ్రహ్మోత్సవములు నిర్వహించనున్నారు.**

బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఇప్పటికే భద్రాచలం పట్టణాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఇప్పటికే అధికారులు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వేడుకల నిర్వహణపై పలుమార్లు దేవస్థాన ఈవో రమాదేవి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లలో తలమునకలయ్యారు.

**శ్రీ విశ్వావసు నామ సంవత్సరాది 'ఉగాది' పండుగ సందర్భంగా ఉదయం ఉగాది ప్రసాద వితరణ ఉ.9-00 నుండి ఉత్సవారంభం - ఋత్విక్ వరణం, రక్షాబంధనం, స్నపన తిరుమంజనం, సా. మృత్సం గ్రహణము, తిరువీధి సేవ (కల్పవృక్ష వాహనం) నూతన పంచాంగ శ్రవణము అంకురార్పణమ్ తో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.**

12-04-2025న ఉ. చక్రతీర్థం, సా.గం.6.00లకు పూర్ణాహుతి, శేషవాహన సేవ, ధ్వజావరోహణము, దేవతోద్వాసనము, ద్వాదశ ప్రదక్షిణలు, ద్వాదశారాధనలు, శ్రీ పుష్పయాగం బ్రహ్మోత్సవముల సమాప్తి జరుగనుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల...

## ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి ఇవ్వాలి

### -జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ

**.నర్సంపేట, మార్చి 29(నినాదం న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు మంత్రి పదవి కి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అర్హుడని, అతనికి మంత్రి పదవి కేటాయించాలని వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ణాటి పార్వతమ్మ తెలిపారు.శనివారం నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా పార్వతమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మంత్రి పదవులను భర్తీ చేస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మొదట ప్రాధాన్యత కల్పించాలన్నారు.40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి చేసిన త్యాగాన్ని కాంగ్రెస్ హైకమాండ్ గుర్తించి మంత్రి పదవిని కట్టబెట్టాలన్నారు.మొదటి సారిగా నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే దొంతి చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన వారన్నారు. గ్రామ సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్, వరంగల్ డీసీసీబీ చైర్మన్,ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,పీసీసీ సభ్యులు, ఏఐసీసీ సభ్యులుగా పదవులను చేపట్టి క్రమశిక్షణ నిబద్ధతకు మారుపేరుగా నిలిచారన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు కష్టపడిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడిని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించాలన్నాలి, ఏఐసిసి అధ్యక్షులు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, లను పార్వతమ్మ కోరారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడెపు రామదేవి, జిల్లా మహిళా కాంగ్రెస్ కో ఆర్డినేటర్ కోతి మమత, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మ భాయ్, నర్సంపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సూరం సాంబలక్ష్మి, నల్లబెల్లి మండల మహిళా అధ్యక్షురాలు సిల్వూర్ జ్యోతి, ఉపాధ్యక్షురాలు గట్ల కల్పన, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల పక్షాన నిలబడిన కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్



**.డోర్నకల్/మరిపెడ మార్చ్ 29(నినాదం న్యూస్):** కుల, మతాలకు అతీతంగా భాష, ప్రాంతీయం తేడా లేకుండా అనుక్షణం ప్రజల కోసం సేవ చేస్తున్న కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ మహబూబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని ఓ తండాలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్రంలో 12 శాతం జనాభా కలిగిన గిరిజనుల బంజారా భాషను గోర్ బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని ఆరోజు సేవాలాల్ జయంతిలో గిరిజనుల సమక్షంలో ప్రభుత్వాన్ని కోరారు... సీఈఓ డాక్టర్ వివేక్ చెప్పిన వాక్యాలను నిజం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేయడంపై తెలంగాణ రాష్ట్రంలోని గిరిజనలు హర్షం వ్యక్తం చేస్తున్నారు... డాక్టర్ వివేక్ కు గిరిజనుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ప్రభుత్వాలు చేయలేని పనిని కూడా మహబూబాద్ పార్లమెంట్ లోని అనేక నియోజకవర్గాలు తిరుగుతూ ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొని తీరుస్తున్న ప్రజా నాయకుడు డాక్టర్ వివేక్ మన డోర్నకల్ నియోజకవర్గంలో రావడం నిజంగా ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నారు...

## మరిపెడ మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు





**.డోర్నకల్/మరిపెడ మార్చ్ 29 (నినాదం న్యూస్):** మరిపెడ మండల ప్రజలకు సీఐ రాజ్ కుమార్ గౌడ్,ఎస్సై సతీష్ గౌడ్ శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.. ఈ శ్రీ విశ్వవసు నామ సంవత్సరంలో ప్రజల జీవితాలలో కష్టాలు తొలగి ఆనంద మాయంలో నిండాలని కోరారు.

## అయ్యప్ప స్వామి సన్నిధిలో మహా మృత్యుంజయ హెూమం



**.కోదాడ/అనంతగిరి, మార్చి 29 (నినాదం న్యూస్):** తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి జాతీయ విభాగం అధ్యక్షులు బ్రహ్మశ్రీ రాజదేష్ పాండే గురుస్వామి సూచన మేరకు శనివారం మహా మృత్యుంజయ హెూమం నిర్వహించారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతి మాసము అమావాస్య తిథినాడు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని,అప మృత్యు దోష నివారణ శాంతి సౌభాగ్య కోసం హెూమం జరుపుతున్నట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, సభ్యులు గాదం శ్రీను, గరిడేపల్లి ఉపేందర్ హెూమంలో పాల్గొన్న దాతలు పాలిక నరసింహారావు -బండారుపల్లి వెంకటేశ్వరరావు, యాగ్నికులు జస్వంత్ శర్మ నందాచార్యులు పాల్గొన్నారు.

## బంగారు పతకాలు సాధించిన తేజ విద్యార్థులు



**.కోదాడ, మార్చి 29,(నినాదం న్యూస్):** జాతీయ స్థాయిలో సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ డిసెంబర్ నెలలో గణిత మరియు సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలను నిర్వ హించారు. తేజ విద్యాలయ విద్యార్థులు 21 మంది అసాధారణ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను సాధించారు. గణితంలో 12 మంది 10వ తరగతి అఫ్సా జబీన్, హేమంత్ రెడ్డి , 9వ తరగతి విద్యార్థులు ప్రసన్ , క్షత్రజ్ఞ లు 8వ తరగతి విద్యార్థులు భవజ్ఞ, షమిత్ , ఓం గణేష్, 7వ తరగతి మోక్షిత్ , ప్రజ్వల్ , 6వ తరగతి నిరంజన , సోమ వెంకట శ్లోక , రిషిత్ సాయి కలరు. సైన్స్ ఒలింపియాడ్ లో 19 మంది విద్యార్థులు ఉన్నారు. సాయిచరణ్ రెడ్డి , శివరాం రెడ్డి , నాగ ప్రణీత్ , షమిత్ కృషి, దేవేశ్వర్ ప్రసాద్ , భానుప్రకాష్ , ఆరాధ్య సాయి సంతోషి, జునైద్ చదువుతున్నారు. ఒలింపియాడ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను కోదాడలోని ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ శివప్రసాద్ రెడ్డి , పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య గారు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం పెంచేందుకు సూర్యాపేట జనవిజ్ఞాన వేదిక సభ్యులు షేక్ జాఫర్ షరీఫ్ సైన్స్ అంశాల మీద అవగాహన కోసం ఇంద్రజాల ప్రదర్శన చేయడం జరిగింది. తేజ విద్యాలయ డైరెక్టర్ సోమిరెడ్డి , వైస్ ప్రిన్సిపల్ మంత్రిప్రగడ వేణుగోపాల్ రావు.పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**.కోదాడ, మార్చ్ 29(నినాదం న్యూస్):** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సమాజంలో పెను మార్పులు వచ్చాయని, పేదలకు సంక్షేమ పథకాలు లభించాయని తెలుగు దేశం పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ను కోదాడ పట్టణంలో ఘ నంగా నిర్వహించారు. కోదాడ పార్టీ కార్యాలయం నుంచి మోటార్ సైకిల్ ర్యాలీగా బయల్దేరి, మునిసిపాలిటీ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మరియు ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రంగా థియేటర్, హుజుర్‌నగర్ రోడ్ మీదుగా పార్టీ కార్యాలయం వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పనిచేసిన వారిని సన్మానించారు.మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించడం, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయడం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు శాసనసభ, పార్లమెంటులో ప్రాతినిధ్యం కల్పించడం వంటి అద్భుతమైన సంస్కరణలు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అన్నారు పట్టణ మాజీ అధ్యక్షులు జానపనేని కృష్ణా రావు, మొతే మండల మాజీ అధ్యక్షులు దోసపాటి రాములు, గుడిపూడి వెంకటరమణ, వేమూరి సురేష్, అమరావరపు శ్రీమన్నారాయణ, గద్దె వెంకటేశ్వర్ రావు, గోపిదేశి వివేకానంద, డా. పూర్ణ శంకర్, చల్ల గురవయ్య, గౌని శ్రీనివాసగౌడ్, వసంతకుమార్, వేమూరి నరసింహారావు, భగత్, తాళ్లపాక బాబు, నాగరాజు, పుల్లారావు, మరీదు ఉపేందర్, భాస్కర్, సైదులు, కొవ్వూరి ఓబయ్య పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యత

- మహిళలను కోటీశ్వరులను చేయడమే సర్కారు లక్ష్యం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**.భూపాలపల్లి మార్చి 29, (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో ప్రాధ్యాన్నిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 57,800 ప్రభుత్వ ఉద్యోగాలు పోస్టులు నియామకం చేశామని, వారిలో దాదాపు 40 శాతం మంది వరకు మహిళలు ఉన్నారని తెలిపారు. త్వరలో 14,800 అంగన్వాడీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గత నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం అయినప్పటికీ ఈనెలాఖరు వరకు నిర్వహించుకునేలా అవకాశం కల్పించినట్టు తెలిపారు. డ్వాక్రా సభ్యులకు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి ప్రక్కన ఉన్న స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పారిశ్రామిక పార్కు (బ్రిక్స్, రైస్, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు ఏర్పాటులో మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తామని తెలిపారు. మహిళలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. రాణి రుద్రమ, సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రజల మన్ననలు పొందుతున్నారని అభినందించారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నామని, నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలో రోల్ మోడల్ నిలుపనున్నట్లు ఆయన తెలిపారు.

తనను గెలిపించిన ప్రజలకు సేవకుడిగా పని చేస్తున్నానని, నిజాయితీ పరులైన అధికారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని అన్నారు. ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి ద్వారా కుటుంబం ఆర్థికాభివృద్ధి. జరుగుతుందని, తద్వారా తమ విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలను అందిస్తుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అమలవుతున్న 'అమ్మ పాలన' ద్వారా బాలల బలవృద్ధికి కృషి జరుగుతోందని అభినందించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ"సృష్టికర్త అమ్మ అయితే, సృష్టించినదీ అమ్మే" అని, మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నా రని అన్నారు. బాలికల పరిరక్షణకు ప్రాధా న్యం ఇవ్వాలని, కొన్ని చోట్ల అమ్మాయి తెలియగానే గర్భంలోనే చంపేస్తున్న పరిస్థితి ఉందని, ఇలాంటి సంఘటనలు చాలా బాధాకరమని, మార్పు కోసం 'బేటీ బచావో, బేటీ పడావో' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అథితులకు అంగన్వాడీ సిబ్బంది కోలాటం, నృత్య ప్రదర్శనతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా అధికారులను, అంగన్వాడీ సిబ్బందిని మెమెంటో శాలువా ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. గుమ్మడి శ్రీదేవి, మల్లీశ్వరి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**.నర్సంపేట, మార్చి 29(నినాదం న్యూస్):** నర్సంపేట నియోజకవర్గ అడహాక్ కమిటీ మెంబర్ అడుప నర్సింగరావు ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరించటం జరిగింది. అనంతరం తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో కేక్ కట్ పంపిణీ చేయటం జరిగింది. అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధిని చేయడం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.పేదవాడి ఆకలి తీర్చడానికి అన్న ఎన్ టి రామారావు తీసుకున్న నిర్ణయమే తెలుగుదేశం పార్టీ అని రెండు రూపాయలకే కిలో బియ్యం,50 రూపాయలకే హార్స్ పవర్,కూడు గుడ్డ నినాదంతో, పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేస్తూ మహిళలకు ఆస్తిలో హక్కును కల్పిస్తూ ఇలా ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చింది ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు.బీసీలకు రాజ్యాధికారం ఇచ్చి రాజకీయంగా ముందుకు నడిపించింది తెలుగుదేశం పార్టీ అని,మొట్టమొదటి సారి పార్లమెంట్ లో దళితుడిని స్పీకర్ చేసింది తెలుగుదేశం పార్టీ, తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా రెవెన్యూ అందిస్తున్న హైదరాబాదును తీర్చిదిద్దిందన్నారు.ఎన్టీఆర్,చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనేక సంక్షేమ ఫలాలను అందించింది తెలుగుదేశం పార్టీ అని,ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో కీలకంగా ఉన్న ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీలో ఓనమాలు నేర్చుకొని వెళ్లిన వారేనని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎంత సమర్థవంతంగా పనిచేస్తుందని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీ విని ఎరగని మెజార్టీని ప్రజలు అందించారని రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో కూడా బలమైన శక్తిగా ఎదుగుతుందని నర్సింహారావు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొక జంపయ్య,వేములపల్లి సూర్య ప్రకాష్ రావు,నాయిని కుమార్,అల్లాడి వెంకట నారాయణ,మండల సదానందం,పంచ మర్తి రామారావు,తోట వెంకన్న,పుల్లూరు కుమారస్వామి,ఎండీ బషీర్,కోలిపాక పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడాకారులకు సన్మానం



**.జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఘనంగా సన్మానించారు. శనివారం ఐడిఓసీ కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల సందర్భంగా ఢిల్లీలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ లో పాల్గొన్న జిల్లాకు చెందిన ఫిజికల్ డైరెక్టర్స్ విజయలక్ష్మి, కాటారం జెడ్పీహెచ్ఎస్ పీడీ సిహెచ్ ఆనంద్, జాతీయ స్థాయి సైక్లింగ్ కోచ్ గా ఎంపికై జాతీయ స్థాయిలో కోచింగ్ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ మమతను ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు తమ ప్రతిభను కనబర్చి మన జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి చూపించే విధంగా క్రీడా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే భాగ్యం అందరికి దక్కదు

- ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో ప్రజాసేవ చేయాలి
- కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు సూచన



**.వనపర్తి ప్రతినిధి, మార్చి 29 (నినాదం న్యూస్)** ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే భాగ్యం అందరికీ దక్కదని, అలాంటి అవకాశాన్ని పొందిన ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో ప్రజాసేవ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు విజ్ఞప్తి చేశారు.జిల్లా రెవెన్యూ విభాగంలో ప్రస్తుతం ఐ సెక్షన్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న నాయబ్ తహసిల్దార్ బక్షి శ్రీకాంత రావు ఉద్యోగ విరమణ సందర్భంగా దంపతులకి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య సహా శ్రీకాంతరావు కుటుంబ సభ్యులు, సన్నిహితులు, సహెూద్యోగులు హాజరయ్యారు.ఉద్యోగ విరమణ సందర్భంగా శ్రీకాంత్ రావుని కలెక్టర్, అదనపు కలెక్టర్ల తోపాటు, సన్నిహితులు, సహెూద్యోగులు శాలువాలతో సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే అదృష్టం అందరికి ఉండదని, ఆ అవకాశం దక్కిన వారు దాన్ని సద్వినియోగం చేసుకొని సేవ చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉద్యోగ విరమణ పొందుతున్న శ్రీకాంత రావు తన ఉద్యోగాన్ని క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో నిర్వర్తించారన్నారు. శ్రీకాంత రావు నుండి వచ్చే ఫైల్ ఏదైనా తెలుగు భాషలో చాలా స్పష్టంగా ఉంటుందని, చాలా మంచి నైపుణ్యత, అనుభవం కలిగిన ఉద్యోగి అని కొనియాడారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అర్జీ ఇవ్వడానికి వచ్చే బాధితులతోనూ ఆయన ఎంతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటారని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. పెండింగ్ ఫిర్యాదుల స్టేటస్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉంటారని చెప్పారు. ఇప్పుడు ఆయన ఉద్యోగ విరమణ పొందుతున్నారని చెప్పడం బాధగానే ఉందని అన్నారు. శ్రీకాంతరావు ఉద్యోగ విరమణ తర్వాత తన తదుపరి జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ శ్రీకాంత రావు చాలా మృదుస్వభావి అని, పనిని ఎంతో పద్ధతిగా చేస్తారని చెప్పారు. ఆయనకు అన్ని విషయాల పైన అవగాహన ఉందని అన్నారు. ప్రజావాణి అర్జీలను పరిష్కరించడంలో కీలకంగా వ్యవహరించా రన్నారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య మాట్లాడుతూ శ్రీకాంత రావు సమయపాలన కలిగిన వ్యక్తి అని, ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. వీరితోపాటు కార్యక్రమానికి విచ్చేసిన వారంతా శ్రీకాంత్ రావు విధుల్లో భాగంగా చేసిన ప్రజాసేవ గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ రావు సన్నిహితులు, పాత్రికేయులు, సహెూద్యోగులు, రెవె న్యూ ఉద్యోగులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మంగపేట, మార్చి 29 ( నినాదం న్యూస్ ) :** .తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఆ పార్టీ సీనియర్ నాయకులు కొడాలి రఘు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం మండల కేంద్రంలోని గంపోనిగూడెం క్రాసు వద్ద తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రతిపాదిత స్థలం వద్ద టిడిపి సీనియర్ నాయకులు కొడాలి రఘు టీడీపీ జెండాను ఎగురవేసి వేశారు. అనంతరం మండలంలోని కమలాపురం, రాజుపేట గ్రామాలకు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన టిడిపి జెండాలను ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొడాలి రఘు మాట్లాడుతూ తెలుగుదేశం రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు నేడు పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు వెల్లడించారు. తెలుగు రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి పేదల పక్షాన పోరాడిన మొట్టమొదటి పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా ఆ పార్టీని ముందుకు తీసుకు వెళుతున్నామని అన్నాడు.తెలుగుదేశం పార్టీ నాయకులు పోతుమర్తి రమేష్, జాగర్లమూడి నాగేశ్వరరావు, మన్యం నాగేశ్వరరావు, మహబూబ్ ఖాన్, అనంతుల శ్రీను, బొల్లె రాములు, భోగినేని శ్రీను, అనంత రామయ్య,రవి పాల్గొన్నారు.

## ఘనంగా పదవీ విరమణ వేడుకలు



**.చింతపల్లి, మార్చి 29 ( నినాదం న్యూస్):** దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఇద్దరు ఉద్యోగుల పదవీ విరమణ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న డిప్యూటీ సూపరింటెండెంట్(ఫైనాన్స్) ఏవీకే. విశ్వనాథం, కండక్టర్ టీ.బాల్ రెడ్డిలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మాట్లా డుతూ పదవీ విరమణ సహజమని, వారి సేవలను కొనియా డారు. వారి శేష జీవితం నిండు నూరేళ్ళు ఆయురారో గ్యాలతో ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఏం.ఎఫ్ వెలుగు కృష్ణయ్య , ఉద్యోగులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పకీర్ షా వలి జాతర



**.ఎల్కతుర్తి, (నినాదం న్యూస్) :** ఫకీర్ షా వలి జాతర ఉగాది పర్వదినాన హిందువులందరూ షడ్రుజులతో ఉగాది పచ్చడి సేవిస్తూ, పంచాంగ శ్రవణం వింటూ పండుగ జరుపుకుం టుంటే, ఎలకతుర్తి మండలంలోని దామర గ్రామంలో మాత్రం ముస్లిం హిందువులు కలిసి ఫకీర్ షావలి జాతర ఘనంగా జరిపిస్తారు. కోరిన మొక్కులను ఫకీర్ షావలి తీరుస్తాడని ఇక్కడి గ్రామస్తుల నమ్మకం. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, ధర్మసాగర్, హసన్పర్తి, కాజీపేట, హనుమకొండ, మండలాల్లోని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి దామర గుట్టపై ఉన్న పకీర్ షావలిని దర్శించుకుని ముడుపులు చెల్లిస్తారు. అదేవిధంగా ఇక్కడ ఉన్న గ్రామస్తులు సూరత్, బొంబాయి, హైదరాబాద్ బ్రతుకుతెరకు వెళ్లినవారు సైతం ఉగాది రోజు వచ్చి మొక్కులు చెల్లిస్తారు. అసలు కథ ఏంటంటే, కొన్ని ఏళ్ల కింద ఆత్మకూర్ మండల కేంద్రంలో మిలిటరీ క్యాంపులో పనిచేస్తున్న డాక్టర్ హజరత్ ఫకీర్ షావలి పర్యటన నిమిత్తం గుర్రం పైన దామర గ్రామానికి వచ్చేసరికి, గత్తర సోకి వందలాది మంది ప్రజలు చనిపోయారు. ఆయన వారి కష్టాలు చూసి బాధలకు చలించి ఇక్కడే ఉండి ప్రజలకు సేవ చేస్తూ వారి రోగాలు నయం చేస్తూ, వారితో పాటే ఉన్నాడు. ఆయన గ్రామస్తులతో నేను ఉగాది పర్వదినాన చనిపోతా నని, తనను దామరగుట్ట పైన ఖననం చేయాలని సూచిం చారు. అన్న విధంగానే ఉగాది పర్వదినాన ఆయన చనిపో యాడు. మిత్రులందరికీ ఆయన మాటలను నమ్మక, కిందనే ఖననం చేయడానికి తీసుకు వెళుతుంటే, ఆయన మాయమై, గుట్టపై పార్థివదేవం కనబడిందని అంటారు. అప్పుడు ఆయన చెప్పింది నిజమని గుట్ట పైన ఆయనను ఖననం చేశారు. అప్పటినుండి ప్రతి ఉగాది పండుగ రోజున, సంతానం లేని వారు, ఆరోగ్యం సరిగా లేనివారు ఆయనను మనసులో మొక్కి ఉగాది పర్వదినాన జెండా కట్టి, మొక్కుకుంటే, వారు కోరిన కోరికలు తీరుతాయని ప్రజల విశ్వాసం.

## ఉగాది శుభాకాంక్షలు

### -కిసాన్ పరివార్ అధినేత యువ దళపతి నానావత్ భూపాల్ నాయక్,సీఈఓ డాక్టర్ వివేక్





**డోర్నకల్/మరిపెడ మార్చి 29(నినాదం న్యూస్)**

మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు కిసాన్ పరివార్ యువ దళపతి నానావత్ భూపాల్ నాయక్,సీఈఓ డాక్టర్ వివేక్ విశ్వవసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు... తీపి,చేదు, కష్టం,సుఖం... అన్ని కలిసిందే జీవితమని ఈ విశ్వావసు నామ సంవత్సరంలో అందరి జీవితాల్లో ఆనందం నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

# ప్రభాకర్ రెడ్డికి ఘన సన్మానం



**మహేశ్వరం, మార్చి 29 (నినాదం న్యూస్):** ప్రతి ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతలతో పని చేస్తేనే సంస్థలు మంచి పురోగతిలో పయనిస్తాయని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి. ఈ. సి హెచ్ విద్యాసాగర్ అన్నారు. శనివారం వ్యక్తిగత జీవితం, వృత్తి జీవితం మధ్య సమన్వయం పాటిస్తూ బాధ్యతలు నిర్వర్తించాలని ఆయన అన్నారు. విశ్వవిద్యాలయంలో 29 సంవత్సరాల 6 నెలలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఈనెల 31న ఉద్యోగ విరమణ చేయనున్న సూపరిన్ టెన్ డెంట్ జే. ప్రభాకర్ రెడ్డి కార్యక్రమం పరిపాలన భవనంలో జరిగింది. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రభాకర్ రెడ్డికి పూలమలలు వేసి మెమొంటో అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన ఇన్నాళ్లుగా విశ్వవిద్యాలయానికి అందించిన సేవల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది, ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రభాకర్ రెడ్డి విశ్రాంత జీవితం ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షించారు.

# వృద్ధులకు సేవ చేయడం ఆనందదాయకం


- మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్



**జవహర్‌నగర్, మార్చి 29 (నినాదం న్యూస్):** వృద్ధులకు సేవ చేయడం ఆనందదాయకమని అది మన పూర్వజన్మ పుణ్యఫలమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బి ఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ రెడ్డి శెట్టి మహేష్ కుమార్తె రెడ్డి శెట్టి సోనాలి జన్మదినం సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని ఆదర్శ ఓల్డ్ ఏజ్ హోమ్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్డి శెట్టి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ వృద్ధులకు సేవ చేయడం భగవంతునికి సేవ చేయడం లాంటిదేనని వృద్ధులను చేరదీసి ఆదరిస్తేనే మనకు భగవంతుడు సర్వ ఐశ్వర్యాలు కల్పిస్తాడని దేవుడు మన అందరిని చల్లగా చూస్తాడని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి శెట్టి సోనాలి జన్మదినాన్ని ఓల్డ్ ఏజ్ హోమ్ లో వృద్ధుల మధ్య ఘనంగా కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వృద్ధాశ్రమంలో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కోట శ్రీనాథ్, నయుమ్ సింగన బాలరాజు, పూజారి రాజు, గట్టు శ్రీకాంత్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలిసిఉంటే ఏదైనా సాధించగలం

- ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య గుప్త



**మహేశ్వరం, మార్చి 29 (నినాదం న్యూస్):** వైశ్యులు ఎక్కడ ఉంటే ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని, కలిసికట్టుగా ఉంటేనే ఏదైనా సాధించగలం అని ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజా గౌలిపురా నూతన అధ్యక్షులు శ్రీ రామ్ కోటయ్య గుప్త అన్నారు. శనివారం అమావాస్య నూతన సంవత్సరం ఉగాది తెలుగు నూతన సంవత్సరం అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య గుప్త తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. యాకుత్ పురా, చార్మినార్, చంద్రయన్న గుట్ట నియోజకవర్గం గౌలిపురా డివిజన్ పరిధిలోని బతుకమ్మ బావి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో పరమశివుని ప్రత్యేక పూజలు రుద్రభిషేకం భక్తులతో ముఖ్య అతిథులుగా హాజరైన అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమావాస్య రోజున ఉగాది నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. దాతల సహకారంతో నిర్వరింగానంగా ప్రతి అమావాస్య గత 61 నెలలు ఛత్రినాక పాత పోలీస్ స్టేషన్ వద్ద స్వామివారి తీర్థ ప్రసాదం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న మన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిపి శ్రీధర్ మల్లికార్జున్ గుప్త, సలహాదారులు ఇరుకుల నరసింహులు గుప్త, ప్రధాన కార్యదర్శి గుబ్బ శ్రీనివాస్ గుప్త, కోశాధికారి పడకండి వెంకటేశం గుప్త, అడ్మిన్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల బిక్షపతి గుప్త, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్క శేఖర్ గుప్త పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలలో ఘనంగా కాలేజ్ డే



**మహేశ్వరం, మార్చి 29 (నినాదం న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల 'కాలేజ్ డే' శనివారం ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన 'కాలేజ్ డే' కు బిగ్ బాస్ ఫేం కల్ల అవినాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ ఝాన్సీరాణి, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ ఈశ్వరి, అసోసియేట్ డీన్ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న డాక్టర్ గోవర్ధన్, పూర్వ అసోసియేట్ డీన్ డాక్టర్ నరేంద్ర రెడ్డి కళాశాల ఓఎస్ఏ డాక్టర్ ప్రశాంత్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ పట్టుదల, కష్టపడే తత్వం ఉంటే జీవితంలో మనం అనుకున్న లక్ష్యాలను సాధిస్తామని అన్నారు. పలువురిని అనుకరిస్తూ మిమిక్రీ చేసి విద్యార్థులను అలరించారు. తాను నటనలో రాణించడానికి పడిన కష్టాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. అనంతరం డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరచుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను, శాస్త్రీయ దృక్పథాన్ని, స్మార్ట్ వర్క్‌ని, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు విభాగాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక పోటీలు అలరించాయి.

# అమావాస్య బోనాల వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, మార్చి 29 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ లో వాసవి సేవ సమితి, శ్రీరామ్ నగర్ "ఏ " వారు ఎల్లమ్మ, పోచమ్మ ఆలయాలలో నిర్వహించిన అమావాస్య భోజనాల వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు, గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల రమేష్, జగదీష్ గుప్తా, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగం ఎన్నో సవాళ్లతో సాగుతుంది

- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు
- పదవీ విరమణ పొందిన అధికారులకు ఘనంగా వీడ్కోలు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి29(నినాదం న్యూస్):** రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన స్పెషల్ బ్రాంచ్ ఎస్సై పి. అచ్చయ్య, ఉప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ అక్బర్ షరీఫ్, సిఏఆర్ అంబర్ పేట్ ఏఆర్ఎస్ఐ రవికుమార్, భువనగిరి హెడ్ క్వార్టర్ ఏఆర్ఎస్ఐ జి సౌభాగ్య రావు వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ యం.అంజయ్య లకు సీపీ సుధీర్ బాబు, ఐపీఎస్ రాచకొండ కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్ధవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి స్పెషల్ బ్రాంచ్ నరసింహారెడ్డి, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, ఏసీపీ స్పెషల్ బ్రాంచ్ రవీందర్ రెడ్డి, సీఏఓ అకౌంట్స్ సుగుణ, సీఓఏ అడ్మిన్ పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సి హెచ్. భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి, పోలీస్ కో ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు టేకుల రవీంద్ర రెడ్డి, బి. సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పౌరహక్కులపై అవగాహన కల్పించండి

- ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**చేవెళ్ల, మార్చి 29(నినాదం న్యూస్):** రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ అన్నారు. ప్రతి నెల గ్రామాలలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని శనివారం చేవెళ్ల ఎమ్మార్వో బి.కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ప్రజలకు పౌర హక్కుల గురించి అవగాహన కల్పించడం ప్రజలు తమ హక్కులను కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ప్రోత్సహించడం,సమాజంలో వివక్షత అసమానతలను తొలగించడానికి కృషి, ప్రతి ఒక్కరు సమాజంలో సమానంగా ఉండడానికి వివక్షత లేకుండా జీవించడానికి హక్కుల దోహద పడతాయన్నారు. హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్ట పరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందన్నారు.ఒకరు ఇంకొరిపై వివక్ష చూపితే చట్టరీత్య నేరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ,గుండాల గ్రామ అధ్యక్షుడు కొండపురం మల్లేష్ మాదిగ,కందవాడ గ్రామ అధ్యక్షుడు గిరిగళ్ళ మహేందర్ మాదిగ పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు తీసుకునే..

# పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- మాల మహానాడు జిల్లా మహేష్



**చేవెళ్ల, మార్చి 29(నినాదం న్యూస్):** నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు విద్యాసంస్థల పూర్తవుక ముందే పాఠశాలలో ప్రవేశాలను తీసుకునే పాఠశాలలపై కఠినచర్యలు తీసుకోవాలని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్ పేర్కొన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పూర్ణ చందర్ రావుకి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలు విద్యా సంవత్సరం ముందే ప్రవేశాలు తీసుకోనే ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా కమిటీ తరఫున జిల్లా అధ్యక్షులు మహేష్ వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో కార్పొరేట్ మరియు ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను కాలరాస్తున్నారన్నారు. పలు ప్రైవేట్ పాఠశాలలో దుస్తులు, పుస్తకాలు అమ్ముతున్నానన్నారు. స్థానిక ఎంఈఓ లకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన స్పందించకపోవడం సరికాదన్నారు. విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష్యం వహించే ఎంఈఓలపై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాల అనుమతులు పూర్తిగా తీసుకోకుండానే అనేక ప్రైవేట్ పాఠశాల యదేచ్ఛగా నడుపుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఎంఈఓ లు తనిఖీలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. కనీసం విద్యార్థులకు వచ్చే విద్యాసంవత్సరానికైనా సకాలంలో పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేయాలన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలను నియంత్రించి ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంపొందించడంలో ఉపాధ్యాయులు, ఎంఈఓలు కీలకపాత్ర పోషించాలన్నారు.

# ఘనంగా సిరి ఫీచర్స్ కిడ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు







- ఆహుతులను అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు
- జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించిన జి.సురేష్ రెడ్డి
- విద్యార్థుల ఉన్నతి, క్రమశిక్షణపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- సూరారం ఎస్సై చింతకాయల వెంకటేష్

**కుత్బుల్లాపూర్, మార్చి 29 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం ఓం జెండా వద్ద ఉన్న సిరి ఫీచర్స్ కిడ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు రామ్ లీలా మైదానంలో పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ టి రాజమణి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు సుభాష్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, సూరారం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చింతకాయల వెంకటేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ వేడుకల సందర్భంగా పాఠశాలలోనే ప్రాథమిక స్థాయి విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు గ్రాడ్యుయేషన్ డే లో పాల్గొన్న చిన్నారులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. వార్షికోత్సవ వేడుకలలో పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక వేడుకలు ఆకుతులను ఎంతగానో అలరింప చేశాయి. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన అభ్యున్నతికి, సామాజిక బాధ్యతలను నేర్పుటకు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులతోపాటు బాధ్యతను వహించాలని సూచించారు. విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో రోడ్ భద్రతా నియమాలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. సమాజంలో జరుగుతున్న దోపిడీ, దొంగతనాలపై విద్యార్థులు విజ్ఞతతో వ్యవహరించి తమను తాము రక్షించుకోవడంతోపాటు, సమీపంలో జరుగుతున్న అన్యాయాలపై పోరాడాలని, అవసరమైతే పోలీసులను ఆశ్రయించి వారి సహకారం పొందాలని వివరించారు. అత్యవసర సమయాలలో రక్షణ పొందుటకు రోడ్డు ప్రమాదాలలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని రక్షించుటకు కావలసిన సహకారం అందించాలని సూచించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ టి రాజమణి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలకు వచ్చే చిన్నారులకు తల్లిదండ్రుల లాలనను అందిస్తూ, ఎటువంటి మానసిక ఒత్తిడి లేకుండా ఆటపాటలతో విద్యను అందించడం తమ పాఠశాల ప్రత్యేకత గా పేర్కొన్నారు.

ఉన్నత తరగతుల విద్యార్థులకు కావలసిన బోధనను జాతీయ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను పాటిస్తూ పోటీ ప్రపంచంలో అన్ని పోటీ పరీక్షలలో సులభంగా నెగ్గే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. విద్యార్థులకు ఇష్టమైన రంగాలలో రాణించేలా వారిని ప్రోత్సహించి కావలసిన ప్రత్యేక శిక్షణతో ఆయా రంగాలలో విజేతలుగా నిలిచే విధంగా తీర్చిదిద్దుతామని అందుకు తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సహకారం ఎంతో దోహదపడుతుందని రాజ్యమని కృష్ణారెడ్డి వివరించారు. తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించుటకు విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయుల కృషితో పాటు తల్లిదండ్రుల సహకారం ఎంతగానో దోహద పడుతుందని అందుకు ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలిపారు.





## ఆది, సోమవారల్లోనూ..

# ఇంటిపన్నులు కట్టొచ్చు

- జేఎంసి కమిషనర్ వసంత



**జవహర్‌నగర్, మార్చి 29 (నినాదం న్యూస్):** జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2024 -25వ సంవత్సరానికి ప్రజలు ఇంటి పన్నులు ఈనెల 31 వ తారీకు లోపు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించగలరని మున్సిపల్ కమిషనర్ వసంత విజ్ఞప్తి చేశారు. శనివారం ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఇంటి పన్నులు ఈనెల 31వ తారీకు ముగియనందున ఆదివారము సోమవారము ఎటువంటి సెలవు లేదు. అదే విధంగా మున్సిపల్ కార్యాలయం నందు ఇంటి పన్ను వసూలు చేయుటకు ప్రత్యేక కౌంటర్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కావున జవహర్‌నగర్ ప్రజలందరూ ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోగలరని కోరుతున్నామని కమిషనర్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పన్నులు సకాలంలో చెల్లించగలరని కోరారు.

# జయ హోమ్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**జవహర్‌నగర్, మార్చి 29(నినాదం న్యూస్):** సీనియర్ జర్నలిస్ట్, జవహర్ నగర్ వాసి, సత్యకామ్ న్యూస్ ఛానల్ ఎండి ఏకే అరుణ్ కుమార్ త్యాగి ఆధ్వర్యంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సికింద్రాబాద్ ప్రాంతంలోని క్లాక్ టవర్ దగ్గర, గాంధీ హాస్పిటల్ సమీపాన పేదలకు అన్నదానాన్ని నిర్వహించిన జయ హోమ్స్ ఫర్ గర్ల్ చైల్డ్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం పేద ప్రజలకు ప్రయాణికులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి హాజరైన సీనియర్ జర్నలిస్టు అరుణ్ కుమార్ త్యాగి మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అన్నం పరబ్రహ్మ స్వరూపమని, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో పేదలు ప్రయాణికులు, వృద్ధులు తదితరులు, గాంధీ ధావకాన దగ్గర పేద ప్రజలు తమ వైద్యం కోసం హాస్పిటల్ కు వచ్చి రోడ్లమీద ఉంటూ తమ దగ్గర బంధువులను దావకానకు తీసుకువచ్చి వైద్యం చేయిస్తున్నారని, రోగుల సహాయకులకు ఈ అన్నదానం ఎంతగానో ఉపయోగపడుతుందని అరుణ్ కుమార్ త్యాగి తెలిపారు. పేదలకు సేవ చేస్తేనే ఆత్మ సంతృప్తి లభిస్తుందని, సేవే దైవమని, అది మనిషికి ప్రాణం అని అన్నారు. నిత్యం ఎంతోమంది పేదలు సికింద్రాబాద్ క్లాక్ టవర్ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్నారని వారు పస్తులతో జీవిస్తున్నారని పేదరికంతో దైన్య పరిస్థితులు అనుభవిస్తూ జీవచ్చవాలాగా క్లాక్ టవర్ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్నారని వారి కోసం ఈ అన్నదానం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పేదల్లోనే ఆ దేవుడు కనిపిస్తున్నాడని, పేదలకు అనాథలకు సేవ చేయడమే తన లక్ష్యమని జయ హోమ్ ఫర్ గర్ల్ చైల్డ్ సంస్థ ఉద్దేశం ఇదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలపై..

# చర్య తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్



**చేవెళ్ల, మార్చి 29(నినాదం న్యూస్):** విద్యా సంవత్సరం పూర్తవకముందే ప్రైవేటు స్కూల్లో అడ్మిషన్ల పేరుతో దందా చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బ్రదర్ అరుణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో ముఖ్య నాయకుల సమావేశంను ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్షుడు చరణ్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం లో ప్రైవేట్ ఫీజుల దందా జరుగుతున్నప్పటికీ జిల్లా డీఈవో మండల ఎంఈఓ లు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. అనేక పాఠశాలలు ఇంటర్నేషనల్ స్కూల్లో పేరుతో వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు చేర్చుకుంటున్న ఆ విద్యాసంస్థల కనీసం పర్మిషన్ ఉందా అని అడిగేటట్లు కూడా విద్యాశాఖ అధికారులు లేరు దీనిబట్టి అర్థమవుతుంది విద్యాశాఖ అధికారులు పూర్తిగా ప్రైవేటు విద్యాసంస్థలకు అమ్ముడుపోయారని అందులో భాగంగానే వచ్చే విద్యా సంవత్సరానికి ఈ విద్యా సంవత్సరం పూర్తి కాకముందే అడ్మిషన్లు చేర్చుకుంటున్నారని తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి ఫీజు వసూలు చేస్తున్నారని అన్నారు. అలాంటి విద్యా సంస్థలపై విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గుర్తింపు లేని విద్యా సంస్థల, వచ్చే విద్యా సంవత్సరానికి ముందుగానే అడ్మిషన్లు చేసుకుంటున్న విద్యాసంస్థల ముందు ఎస్ఎఫ్ఐ ఆందోళన నిర్వహిస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్షుడు చరణ్ గౌడ్, ఎస్ఎఫ్ఐ నాయకులు , రేశ్వంత్, సాయి కిరణ్, దిలీప్, అనిల్, రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.


# ఎండాకాలం నీటి సమస్య ఉండకుండా చూసుకోవాలి

- అపర భగీరధుడు కేసీఆర్
- మిషన్ భగీరథతో ఇంటింటికి స్వచ్ఛమైన నీరు
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, మార్చి 29 (నినాదం న్యూస్) :** ఎండలు తీవ్రతరం అవుతున్నాయని నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలలోని 60 వార్డులకు, 107 గ్రామాలకు ఎలాంటి నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ అధికారుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టిందే నీళ్లు, నిధులు, నియామకాల కోసమని, తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రజలు కు ఎలాంటి నీటి సమస్య ఉండకూడదని ఒకవైపు కాలేశ్వరం లాంటి మహత్తరమైన ప్రాజెక్టు కట్టి మరోవైపు మిషన్ కాకతీయతో తెలంగాణ రైతులకు నీళ్లు అందించిన ఘనత కెసిఆర్ దేనని, అలాగే తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో నిర్మించాలని మిషన్ భగీరథతో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీళ్లు అందించి ప్రజల దాహార్తిని తీర్చిన మహనీయుడని అన్నారు. 60 ఏళ్ల పాలనలో నీళ్ల కోసం గోసపడ్డ తెలంగాణ ప్రజలకు కాలేశ్వరం కట్టి దేశంలోనే అత్యధిక వరి పండించే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దారని అన్నారు. తెలంగాణ మొత్తాన్ని సస్యశ్యామలం చేసి రైతును రాజు చేసిన ఘనత కూడా కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏనాడు ప్రజలకు నీటి సమస్య రాలేదని, ఇప్పుడు కూడా అలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఏయే ప్రాంతాలలో నీటి సమస్య ఎక్కువ ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి మరి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు నీటి సమస్యపై అధికారులు ఆరా తీస్తూ నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ డీలు బాలరాజు, శ్రీనివాస్ తో పాటు ఏ.ఈ పాల్గొన్నారు.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ



**జమ్మికుంట, మార్చి 29 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని శ్రీ సంతోషిమాత దేవాలయం మండపంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసినటువంటి బ్రాహ్మణ పురోహితుల సమక్షంలో నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ జరిగినది. ఈ సందర్భంగా విప్ర ఫౌండేషన్ చైర్మన్ వల్లూర్ పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు నేటి ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని దీనివల్లనే ప్రపంచంలో సనాతన ధర్మం పట్ల మక్కువ పెరుగుతుందని, ఇదే సనాతన ధర్మ గొప్పతనం అని తెలిపారు. ఈ సందర్భంగా పంచాంగాన్ని అందించిన సిద్ధాంతి డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలబాక ప్రసాద్ శర్మ, రేపూరి రామ్ రతన్, తెల్లావజ్జల ప్రదీప్ శర్మ, భైరవభట్ల నరేంద్ర శర్మ, దుర్గా శర్మ, కురవి మురళి శర్మ పాల్గొన్నారు.

## మార్కెట్ అభివృద్ధి కై నిధులు మంజూరు చేయండి

- మంత్రి పొన్నంను కలిసిన ఏఎంసీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం



**జమ్మికుంట, మార్చి 29 (నినాదం న్యూస్) :** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం. శనివారం హుస్నాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన చైర్మన్ దంపతులు మార్కెట్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహాయ సహకారంతో నిధులు మంజూరు కోసం కృషి చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. రాబోయే రోజుల్లో రైతులకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తామని రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి మద్దతు ధరను అందిస్తూ ముందుకు కొనసాగుతామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల్లో ముందస్తు ఉగాది, రంజాన్ సంబురాలు



**జమ్మికుంట, మార్చి 29 (నినాదం న్యూస్) :** కుల, మతాలకు అతీతంగా మానవులందరు కలిసిమెలిసి సోదర భావంతో జీవించినప్పుడే శాంతియుత సమాజము రూపొందుతుందని ఈ లక్షణాలను విద్యార్థి దశ నుండే ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జెరినా అంజూమ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం ఉగాది, రంజాన్ కలిసి రావడం హిందూ ముస్లింల ఐక్యతకు సూచిక అని ఉగాది రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఉపాధ్యాయులు సందేశమిచ్చినారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలను, మామిడి తోరణాలతో అలంకరించగా ఉపాధ్యాయులు పిండివంటలైన బక్ష్యాలు, ఉగాది పచ్చడి, సేమియాలు తయారు చేశారు. ఉగాది పండుగలో ప్రధానమైనది ఉగాది పచ్చడి, ఇది తీపి, పులుపు, కారం, ఉప్పు, చేదు, వగరు అనే ఆరు రకాల రుచులతో తయారు చేస్తారని. షడ్రుచుల సమ్మేళనమే జీవితమని, బెల్లం- తీపి- ఆనందానికి ప్రతీకని, ఉప్పు- జీవితంలో ఉత్సాహన్ని నింపుతుందని, అది రుచికి సంకేతమని. వేప పువ్వు- చేదు- బాధకలిగించే అనుభవాలని, చింతపండు- పులుపు- నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులని, పచ్చి మామిడి ముక్కలు- వగరు - కొత్త సవాళ్లని, కారం- సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులని తెలుగు ఉపాధ్యాయులు శ్రీ మర్రి అవినాష్ వివరించగ రంజాన్ ప్రత్యేకతను రమేష్ గారు వివరించారు. ఈ కార్యాక్రమములో ఉపాధ్యాయులు రాజేందర్, ఐలయ్య,స్వామి, సంతోష్, స్రవంతి,రేణుక, మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. నమూనా పంచాంగ శ్రవణాన్ని విని విద్యార్థినీ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## పారమిత స్కూల్‌లో ఘనంగా ఉగాది, రంజాన్ వేడుకలు




**కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్) :** స్థానిక మంకమ్మ తోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో ముందస్తు ఉగాది రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని పారమిత పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రకంలో చిన్నారులు ఉగాది ప్రాధాన్యతను తెలియజేసే క్రమంలో షడ్రుచులతో కూడిన పచ్చడిని స్వయంగా తయారు చేసి అందరికి ఆ పంచి ఆ పచ్చ డి యొక్క గొప్పతనాన్ని వివరించిన వైనం అందరిని ఆకట్టుకుంది . కార్యక్రమలో భాగంగా ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ స్నేహ భావానికి ప్రతీకగా నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులు కురాన్ యొక్క ప్రత్యేకతను చాలా చక్కగా వివరించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డా:ఇనుగంటి ప్రసాదరావు స్నేహితులకు పట్టణ ప్రజలకు, తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు విశ్వావసునామ సంవత్సర శుభాకాంక్షలు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు, ప్రధానోపాధ్యాయులు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్ సమన్వయ కర్తలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ.రమేష్



**జమ్మికుంట, మార్చి 29 (నినాదం న్యూస్) :** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలరోజుల పాటు విద్యార్థులకు అందించే ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బీ రమేష్ అన్నారు. కళాశాలలో శనివారం ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులకు తేది ఏప్రిల్ 7 నుంచి తరగతులను ప్రారంబిస్తామన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ రెండు పాస్ ఫోటోలు, ఇంటర్ హాల్ టిక్కెట్ జిరాక్స్ కాఫీలను ధరఖాస్తు ఫాంకు జతచేసి కళాశాలలోని కార్యాలయంలో సమర్పించాలన్నారు. విద్యార్థులకు ఎంఎస్ వర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్ వంటి తదితర అంశాలపై భోదన చేయడం జరుగుతుందని తెలిపారు. మిగతా వివరాలకు కంప్యూటర్ విభాగం ఇంచార్జీ వి.కిరణ్ కుమార్ 8985658097, డా. రవిప్రకాష్ రావు 9110574314, ఎస్.రమేష్ 9390223707 లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ - ప్రిన్సిపాల్ ఓదెలు కుమార్ , డా. రాజేంద్రం, డా. గణేష్ , డా. రవి, డా. సుష్మా, రవిందర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ పురుషోత్తం




**కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్) :** కరీంనగర్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న వ్యవసాయ మార్కెట్ సెక్షన్ గ్రేట్ సెక్రటరీ పురుషోత్తం ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ శ్రీనివాస్ రెడ్డి 60000 లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ పురుషోత్తం శ్రీనివాస్ రెడ్డి,పండ్ల వ్యాపారాల లైసెన్స్ రెన్యూవల్ కోసము డబ్బులు అడిగారంటూ ఏసీబీకి ఫిర్యాదు చేసిన పండ్ల వ్యాపారస్తుడు సమాచార నిమిత్తము పురుషోత్తం శ్రీనివాస్ రెడ్డిలను రెడ్ అండ్ గా పట్టుకున్న కరీంనగర్ ఏసీబీ అధికారి వివి రమణమూర్తి ఏసీబీ డిఎస్పి తదితరులు ఉన్నారు.

## డా.రజనీ ప్రియదర్శినికి అత్యుత్తమ వైద్య సేవా పురస్కారం



**కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్) :** పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు చేతులమీదుగా హైదరాబాద్ లోని టి హబ్ లో ప్రధానం. ఇన్ఫర్టిలిటీ వైద్య విభాగంలో అత్యుత్తమ సేవలు అందిస్తున్నందుకు గాను రాధే గ్రూప్ వారి డాక్టర్స్ ఎక్సెలెన్స్ అవార్డ్ 2025 ను హైదరాబాద్ గచ్చిబౌలి లోనీ టి హబ్ లో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ,ఈ అవార్డు రావడం చాల సంతోషంగా ఉందని, నేడు సమాజంలో పిల్లలు పుట్టకపోవడం అనేది అతి ముఖ్యమైన సమస్యగా మారిందని, ప్రతి సంవత్సరం పది మంది దంపతులకు రజనీ ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా ఉచిత ఇన్ఫెర్టిలిటీ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని అన్నారు ఇలాంటి అవార్డ్స్ అందుకోవడం ద్వారా తన బాధ్యత ఇంకా పెరిగిందని రాబోయే రోజుల్లో తెలంగాణా వైద్య సమాజానికి ఉపయోగపడే విధంగా చేపట్టే ప్రతి కార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తానని ఆమె తెలిపారు. ఈ అవార్డు సాధించిన సందర్భంగా ఐ ఎం ఎ కరీంనగర్ శాఖ అధ్యక్షుడు డా. ఎనమల్ల నరేష్ కుమార్, కార్యదర్శి నవీన్ కుమార్ , కోశాధికారి విజయ్ కుమార్ , తెలంగాణా మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.రాజ్ కుమార్ రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ ప్రో.డా బంగారి స్వామి గారు శుభాకాంక్షలు తెలిపారు.

## సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు మార్గదర్శకం



**వెల్గటూర్, మార్చి29(నినాదం న్యూస్):** మండలం లోని పాశి గామ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము లో ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ కుమార్ మాట్లాడుతూ... జీవితం కూడా ఉగాది పచ్చడి లాగా షడ్రుచుల సమ్మేళనం అని,అనేక రకాల కష్ట సుఖాల సమ్మిళతం అన్నారు. విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉగాది పచ్చడి, బూరెలు,స్వీట్స్ అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్, శ్రీనివాస్,రజిత,గ్రామస్తులు బొప్పు తిరుపతి,బార్పటి జనార్ధన్,గోపతీ నరేష్,నలిమెల సురేష్,శ్రీధర్,విద్యార్థుల తల్లిదండ్రులు మధ్యాహ భోజన నిర్వాహకురాలు రామాక్క పాల్గొన్నారు.

## 31వ డివిజన్లో ఇంటింటికి కాషాయ ధ్వజం పంపిణీ



**కరీంనగర్ మార్చి 29(నినాదం న్యూస్) :** కరీంనగర్ పట్టణం 31 డివిజన్ పరిధిలోని లక్ష్మినగర్ నివాసి దేవసాని సరస్వతి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వస్తిశ్రీ విశ్వవసు తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా ప్రతి ఇంటికి కాషాయ ధ్వజం పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో కరుణాకర్, రాజేష్, శంకర్, రామారావు, పాపన్న, పవన్ ,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నాంపల్లి శ్రీనివాస్,ఓబీసీ రాష్ట కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు,ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్, సెంట్రల్ జోన్ కన్వీనర్ తణుకు సాయికృష్ణ, మాసం గణేష్, పసుపులేటి శివానందం, గర్దాస్ సతీష్, వంగ సంపత్ పటేల్, వంశీ. శశికాంత్ రాకేష్ సంతోష్ తిరుపతి, తదితరులుపాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా బీఆర్ఎస్

- కార్యకర్తల సంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యం
- మృతి చెందిన కార్యకర్తల కుటుంబానికి భీమా చెక్కు అందించిన ఎమ్మెల్యే



**జమ్మికుంట, మార్చి 29 (నినాదం న్యూస్) :** టిఆర్ఎస్ కార్యకర్తలను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలుస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మృతి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబానికి ఆయన పార్టీ అందించిన ప్రమాద బీమా చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి కార్యకర్తకు నాయకుడికి అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని పార్టీ కోసం కష్టపడ్డా ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు సుమారు నాలుగు లక్షల విలువచేసే ప్రమాద భీమా చెక్కులను ఆయన అందజేశారు. భవిష్యత్తులో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఏ కష్టం వచ్చినా అన్న అని పిలిస్తే నేను వస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండా శ్రీనివాస్ జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్ధుల ఆత్మీయ సన్మాన మహోత్సవం




**కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్):** కరీంనగర్ పట్టణంలో ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం రోజున పదవి విరమణ సన్మాన సభలో, పాల్గొన్న పదవ తరగతి 1993-1994 బ్యాచ్ తరపున హార్థిక శుభాకాంక్షలు .అదేవిధంగా విద్యా శాఖలో 33 సంవత్సరాలు బాధ్యతగా నిర్వహించి ఎంతోమంది విద్యార్థులను భావిత భారత పౌరులుగా,తీర్చిదిద్దిన శ్రీమతి జ్యోతిలక్ష్మి మేడం కు అభినందనలతో పూర్వ విద్యార్థులు పాల్గొని ఘనంగా వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా, ఆనంద్ రాజ్ ,సతీష్, రాజకుమార్, నాగరాజు,నదీముద్దీన్, నవీన్ రాజ్, శంకర్, సురేష్, రమేష్, మాధవి ,సరిత, సునీత, శ్రీ చరణ, స్నేహాలత, ఉదయచంద్రిక ,తదితరులు పాల్గొన్నారు.

## 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా గాండ్ల రమేష్ పటేల్



**కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్) :** పెద్దపెల్లి జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గాండ్ల రమేష్ పటేల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా తోటి ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చిన ముం దుండి ఆ సమస్యలకు పరిష్కారం దొరికేవరకు నాతోటి ఉద్యోగుల అం దరము కలిసి ఉన్నతా ధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం దొరికే వరకు ఉద్యమిస్తాం అని అన్నాడు దీనికి సహకరించిన తోటి ఉద్యోగులకు, పెద్దలకు నా యొక్క ధన్యవాదాలు అని తెలిపారు.

## ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు




**జమ్మికుంట, మార్చి 29 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు అతి పవిత్రమైన పండుగగా భావించే రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పవిత్ర ఉపవాస దీక్షలు చేయడం ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం. దీనిలో భాగంగా ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తాసిల్దార్ రమేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొన్నగంటి సంపత్, మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరూ ఎంతో నిష్టతో ఉపవాస దీక్షలు చేస్తున్నారని వారు కోరిన కోరికలు నెరవేరాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇఫ్తార్ విందును ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లతోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీలో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ సన్నాహక సమావేశం

**కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్) :** కరీంనగర్ డిసిసి కార్యాలయం ఇందిరా గార్డెన్స్ లో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, సుడా చైర్మన్ కొమటి రెడ్డి నరేందర్ రెడ్డి, రుద్ర సంతోష్ తో కలిసి పాల్గొన్న కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురామల్ల శ్రీనివాస్ ఇట్టి కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు ఆరెపల్లి మోహన్, వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి, కొత్తపల్లి మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, వివిధ గ్రామాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, 32డివిజన్ మాజీ కార్పొరేటర్ కోడూరి రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# ఆశల పొది.. ఆకాంక్షల విడిది



వసంత గమన శుభవేళ.. పచ్చగా కళకళలాడే ప్రకృతి పరంగా.. ఉత్తరాభాద్ర నక్షత్ర ప్రవేశంతో... చైత్ర శుద్ధ పాడ్యమి ఆదివారం ఉగాది పండుగ కాలగమనం ఆరంభమవుతుంది. ప్రమాదాలు, ప్రమోదాలు కలబోతగా గడిచిపోయిన తెలుగు సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. రాబోయే ఏడాదిలో తమ జీవితాల్లో నవ్య కాంతుల్ని ఇస్తుందనే ఆశతో.. మరో వసంతానికి స్వాగతించడం ఉగాది తెలుగునాట కాలగమనం శ్రీ విశ్వావశు నామ తెలుగు సంవత్సరం ప్రారంభమైంది... సకల చరాచర సృష్టి జగత్తుకు బ్రహ్మదేవుడు బీజం వేసింది ఈ రోజునే.. కాల ప్రవాహంలో ఉగాది పరిణమించినా నిజానికి ఇది యుగాది.

- నేడు తెలుగువారి నూతన సంవత్సరాది
- శ్రీ విశ్వావశు నామ సంవత్సర ఉగాది
- షడ్రుచుల సమ్మేళనం పచ్చడి
- పంచాంగ శ్రవణానికి ఆలయాలు సిద్ధం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** సంప్రదాయ వాదుల మధ్య సౌహార్ద్రతను సన్నిహితులు, శ్రేయోభిలాషుల మధ్య ఉల్లాసాన్ని ద్విగుణీకృతం చేసే అపురూప వేడుక ఇది. ఫాల్గుణ మాసంలో మోడు వారిన వృక్షాలన్నీ చైత్రమాస ఆరంభాన్ని మోసులెత్తి ఆహ్వానిస్తాయి. కొత్తగా చిగురు వేసి ఆకుపచ్చని వర్ణాన్ని సంతరించుకుంటాయి. వసంత శోభితాన్ని పుడమి తల్లి నుదుట అది ప్రకృతి కొత్త సింగారాలు పోస్తుంది. మత్త కోయిలలు చిగుళ్ళు వేసి కమనీయ కంఠాలను సవరించుకుంటాయి. ఉగాది వేడుక అంతర్లీనంగా భావాలనీ విడమరచి చెబుతుంది. మనిషి జీవితాన్ని ప్రకృతిలో సమన్వయం చేసుకుని సుఖాలకు పొంగి పోకుండా దుఃఖాలకు కుంగి పోకుండా ఆశావహంగా జీవించాలని విశదీకరిస్తుంది. తెలుగువారి నూతన సంవత్సర వేడుక ఉగాదిని గ్రామీణ, పట్టణ ప్రజలంతా ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్నారు. పర్వదినం సందర్భంగా వివిధ ప్రాంతాల్లో వేద పండితులతో పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి పంపిణీ, ధార్మిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు చేస్తారు.

**యుగాలకు ఆది యుగాది..**

హైందవ పురాణాల ప్రకారం సృష్టికర్త బ్రహ్మదేవుడు చైత్ర శుక్ల పాడ్యమి రోజున జగతిని సృష్టించాడు. జగతి సృష్టితోనే యుగాలు ప్రారంభమయ్యాయి. యుగాల ప్రారంభానికి ఆదిగా నిలిచే వేడుక అయినందున యుగాది అత్యంత ప్రాశస్త్యం పొందిన వేడుకగా ప్రాచుర్యం పొందింది. కాలగమనంలో యుగాదే 'ఉగాది'గా పరిణామం చెందిందని పండితులు చెబుతున్నారు. ఉగాది రోజున శ్రీరామచంద్రుడు రావణుడిపై విజయం సాధించాడని శ్రీరామ కళ్యాణం వేడుకలకు ముందుగా జరిగే నవరాత్రి ఉత్సవాలు కూడా ఉగాది నుంచి ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుంది.

**తొలి పండుగగా ఉగాది..**

పండుగలలో తొలి పండుగ ఉగాది. ఈ ఉగాది పండుగ పుట్టుకకు సంబంధించి అనేక పురాణ గాథలు ఉన్నాయి. వేదాలను తస్కరించిన సోమకాసురుని బారి నుంచి వేదాలను కాపాడి బ్రహ్మ దేవుడికి అప్పగించేందుకు శ్రీమహావిష్ణువు మత్స్యావతారం దాల్చాడని పౌరాణిక గాథ. శ్రీమహావిష్ణువు చైత్ర శుద్ధ పాడ్యమినాడే మత్స్యావతారం ఎత్తాడు కనుక శ్రీమహావిష్ణువు అవతార గుర్తుగా ఈ పండుగ జరుపుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజే బ్రహ్మ సృష్టికి శ్రీకారం చుట్టాడు అంటారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాటికి ద్వాపర యుగం పూర్తయి కలియుగం ప్రారంభమైందని కృష్ణావతారం ముగిసిన ఆ రోజే భువిలో కలి ప్రవేశించిందని, అందువల్ల ఉగాదిని ఆ రోజు జరుపుకోవడం ఆచారమైందని చెబుతారు. ఈ రోజు ఉదయాన్నే స్నానం చేసి, ఉగాది పచ్చడి తయారు చేసి దైవానికి నైవేద్యం సమర్పించాక స్వీకరించాలి. పచ్చడిలో చేదు, తీపి, పులుపులను జీవితంలోని సుఖ దుఃఖాలకు అన్వయిస్తారు. జీవితమంటే అన్ని రుచుల సమ్మేళనం లాంటిదన్న వేదాంత సారాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియ జేస్తుంది.



**షడ్రుచుల సమ్మేళనం ఉగాది పచ్చడి..**

ఉగాది వేడుకల్లో ఆధ్యాత్మిక ధార్మిక చింతన భావాలతో పాటు ఆరోగ్య సూత్రాలు ఇమిడి ఉన్నాయి. ఆరు ఋతువుల్లో సహజంగా వాత, పిత్త, కఫ దోషాలు, చకప్రోప ప్రశమశాత కలుగుతాయి. వీటిని ఆయుర్వేద నిపుణులు త్రిదోషాలుగా పేర్కొంటారు. వసంత రుతువులో కపం ప్రకోపిస్తుంది. దాన్ని నివారించేందుకు కటు, తిక్త, కషాయ రసాలు ఉపకరిస్తాయి. అందుకే ఉగాది రోజున సంపూర్ణ ఆరోగ్యానికి షడ్రుచుల ఉగాది పచ్చడి రూపంలో స్వీకరిస్తారు. ఉగాది పచ్చడిలో వినియోగించే వస్తువుల్లో కొత్తబెల్లం, కొత్త చింతపండు, ఉప్పు, మామిడి కాయలు, పచ్చి మిరప, వేప పువ్వు ప్రాశస్త్యం పొందాయి. వీటినే అమ్లం( పులుపు) లవణం (ఉప్పు) కట్టు (కారం) తిక్తం( చేదు) కషాయం (ఒగరు) అనే శడ్రుచుల మేళవంగా పేర్కొంటారు. భిన్నమైన రుచులను ఒక చోట చేర్చడం జీవితంలోని సమన్వయత్వానికి సంకేతంగా ఈ ఉగాది పచ్చడి నిలుపుతుంది. ఈ ఉగాదికి తయారు చేసే పచ్చడి ఆరోగ్యానికి సంజీవనిలా పని చేస్తుంది. బెల్లం రక్తంలోని హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుతుంది. దాని వల్ల అదనంగా శక్తి చేకూరు తుంది. ఈ పండుగ వచ్చేటప్పటికి రుతువు ల్లోని తేడా వల్ల అనారోగ్యం కలుగుతుంది. అనారోగ్యాన్ని తొలగించేదే ఈ ఉగాది పచ్చడి.

**ఆలయాల్లో పంచాంగ శ్రవణం..**

ఉగాది పండుగ రోజు ముఖ్యమైన ఆచారం పంచాంగ శ్రవణం. వేదపండితులు పంచాంగాన్ని పఠిస్తుంటే ప్రజలు, భక్తులు శ్రవణంగా భావిస్తారు. పంచాంగం అంటే తిథి, వార, నక్షత్ర, యోగ, కరణ అనే ఐదు అంశాలు కలశాస్త్రం. పంచాంగ శ్రవణం ద్వారా తిథి, వార, యోగ, కరణములు ఫలితాలను తెలుసుకుంటే గంగాస్నాన ఫలం కలుగుతుంది. అంతేగాక భూమిని, బంగారాన్ని, గోవులను, ఏనుగుల్ని మొదలైన వాటిని దానం చేస్తే కలిగే ఫలం పంచాంగ శ్రవణం వల్ల కలుగుతుంది. పంచాంగ శ్రవణం కోసం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆలయాలు సిద్ధంగా ఉన్నాయి.





### మంచి ఆశయాలతో ముందుకు సాగాలి

– తొగిటి శివానందచారి, వేద పండితులు

శతాయుర్వజ్ర దేవయ సర్వ సంపత్రాయచ.. సర్వతిష్ట వినాశయ నిబంకదళ బక్షణమ్' అనే శ్లోకం పఠించి ఉగాది ప్రసాదాన్ని స్వీకరించాలి. పంచాంగ శ్రవణం వినాలి. మంచి ఆశయాలతో ముందడుగు వేయాలి. ఉగాది రోజున పంచాంగాన్ని విన్న పక్షంలో ఏ గ్రహం మనకి అనుకూలంగా లేదో, ఎవరు మనకి సహాయకులో తెలిసి ఏయే కష్ట నష్టాలో తెలుసుకొని వాటికి సంబంధించిన ప్రత్యామ్నాయ మార్గాలను ఎన్నుకోగలుగుతాం.



## నినాదం మార్కెట్ NINADAM MARKET

# ప్రయాణికులకు అలెర్ట్.. మెట్రో టైమింగ్స్ మారుతున్నాయ్

**ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో శుభవార్త చెప్పింది. నగరంలో ప్రయాణికుల రద్దీని దఈష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయం తీసుకుంది. రైలు ప్రయాణ సమయాల్లో మార్పులను చేసింది. తాజాగా ప్రయాణికులకు మరింత చేరువయ్యేందుకు మెట్రో వెబ్ సైట్ ను అందుబాటులోకి తెచ్చింది.**

అదే సమయంలో మెట్రో ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు రైలు సమయాలను పొడిగిస్తున్నట్టుగా తెలిపింది. దీంతో పాటు మరిన్ని కొత్త సేవలపైనా క్లారిటీ ఇచ్చింది. ఇక మారనున్న సమయాలు ఏప్రిల్ 1 వ తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్ నగర రవాణాలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న ఎల్ అండ్ టి మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్ తాజా ప్రకటన చేసింది. ప్రయాణికులకు అనేక సౌకర్యాలు కల్పించింది. ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా, సులభంగా ప్రయాణించేందుకు వీలుగా డిజిటల్ సేవలను



అందుబాటులోకి తెచ్చింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రైలు సమయాలను మెట్రో పొడిగించింది. ఏప్రిల్ 1, 2025 నుంచి టెర్మినల్ స్టేషన్ల నుంచి చివరి రైలు రాత్రి 11:45 గంటలకు బయలుదేరుతుంది. అలాగే, ఆదివారాల్లో మొదటి రైలు ఉదయం 7 గంటలకు బయలుదేరుతుంది.

**విద్యార్థులకు ప్రత్యేక ఆఫర్**

విద్యార్థుల కోసం అందిస్తున్న ప్రత్యేక ఆఫర్‌ను మరో ఏడాది పొడిగించింది. 20 ట్రిప్పులు చెల్లిస్తే 30 ట్రిప్పులు ప్రయాణించే అవకాశం మార్చి 31, 2026 వరకు అందుబాటులో ఉంటుందని మెట్రో యాజమాన్యం తెలిపింది.

**కొత్త టి-సవారీ మొబైల్ యాప్, వెబ్‌సైట్**

ప్రయాణికుల కోసం కొత్త టి-సవారీ మొబైల్ అప్లికేషన్‌ను, నూతనంగా రూపొందించిన హైదరాబాద్ మెట్రో ప్రయాణీకుల వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది.

**ఇతర ఆఫర్లు**

సూపర్ సేవర్ హాలిడే ఆఫర్, ఆఫ్-పీక్ డిస్కౌంట్ ఆఫర్ మార్చి 31, 2025తో ముగుస్తాయి.

**ప్రయాణికులకు మరింత చేరువవుతాం..**

హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్.వి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ మెట్రో కేవలం రవాణా వ్యవస్థ మాత్రమే కాదని, నగర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. మెట్రో ఫెస్ట్, మెట్రో మెడ్లీ, ఆర్ట్ ఫెస్ట్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజా రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరుస్తున్నామని తెలిపారు.

# స్మార్ట్ ఫోన్ మత్తులో భారతీయులు..



ఆధునిక మానవ జీవితంలో స్మార్ట్ ఫోన్ అత్యంత అవసరమైన వస్తువుగా మారింది. ఇది లేకపోతే ఒక్క రోజు కూడా ముందుకు నడవని పరిస్థితి నెలకొంది. విద్యార్థుల నుంచి ఉద్యోగులు, వ్యాపారాలు.. ఇలా అన్ని వర్గాల ప్రజలు తమ అవసరాలకు అనుగుణంగా వినియోగిస్తున్నారు. స్మార్ట్ ఫోన్ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నప్పటికీ, దాన్ని ఎక్కువగా వినియోగించడం వల్ల అనేక అనర్థాలు కలుగుతున్నాయి. ఇటీవల వెల్లడైన ఓ నివేదిక ప్రకారం.. భారతీయులు రోజుకు సగటున ఐదు గంటల సమయంలో ఫోన్ లో గడుపుతున్నారు. వీరందరూ సోషల్ మీడియాను ఫాలో కావడం, గేమింగ్ ఆడడం, వీడియోలను చూడటానికి ఇష్టపడుతున్నారు. మన దేశంలో 1.2 బిలియన్లకు పైగా స్మార్ట్ ఫోన్ వినియోగదారులు ఉన్నారు. వారిలో 950 మిలియన్ల మంది ఇంటర్నెట్ ను వినియోగిస్తున్నారు. తక్కువ ధరకు స్మార్ట్ ఫోన్లు లభించడం, చౌకైన ఇంటర్నెట్ ప్యాక్ ల కారణంగా ఫోన్ వినియోగం బాగా పెరిగింది. ఈ మార్పు దేశాన్ని డిజిటలైజేషన్ వైపు అడుగులు వేయించింది. ఇదే సమయంలో ఎక్కువ మంది ఫోన్ కు బానిసలుగా మారారని ఇటీవల విడుదలైన నివేదికలో వెల్లడైంది. ఆన్ లైన్ లో గంటల తరబడి సమయాన్ని గడుపుతున్నట్టు తెలిపింది. దేశంలోని మీడియా, వినోద పరిశ్రమలో డిజిటల్ ప్లాట్ ఫాంల వాటా విపరీతంగా పెరిగింది. టెలివిజన్ వాటాను అధిగమించి ముందుకు దూసుకుపోయింది. దీని విలువ 2024లో రూ.2.5 ట్రిలియన్లు ఉందని అంచనా. సోషల్ మీడియా, వీడియో స్ట్రీమింగ్, గేమింగ్ లతో భారతీయులు అధిక సమయం గడుపుతున్నారు. స్మార్ట్ ఫోన్ లో ఎక్కువ సమయంలో గడిపే వారిలో ఇండోనేషియా ప్రజలు ముందున్నారు. తర్వాత బ్రెజిల్ కొనసాగుతోంది. అయితే భారతదేశం త్వరలోనే అతిపెద్ద డిజిటల్ మార్కెట్ గా మారనుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మెటా, అమెజాన్ వంటి దిగ్గజ సంస్థలు మన దేశంలో వ్యాపారాన్ని మరింత విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నాయి. డిజిటల్ మార్కెట్ లో ఆధిపత్యం కోసం ముఖేష్ అంబానీ, ఎలోన్ మస్క్ వంటి బిలియనీర్ల మధ్య పోటీ నెలకొంది. డిజిటల్ మార్కెట్ రోజు రోజుకూ విస్తరించుకుంటూ పోతుంటే, దానికి భిన్నంగా సంప్రదాయ మీడియా,టెలివిజన్, ప్రింట్, రేడియో రంగాలు వెనకడుగు వేస్తున్నాయి. ఆదాయం, మార్కెట్ పరంగా క్షీణతను చూస్తున్నాయి. షార్ట్ ఫామ్ వీడియోలు, లైవ్ స్ట్రీమింగ్, ఇంటరాక్టివ్ గేమింగ్ కు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. వాటిని చూడటానికి ఎక్కువ సమయం గడుపుతున్నారు. రాబోయే రోజుల్లో మీడియా కూడా ముందుకు వెళ తుందని భావిస్తున్నారు. భాగస్వామ్యాలు ఉంటాయని అంచనా.

# ఏసీలకు పోటీ.. చల్లదనంలో సాటి

**- అమెజాన్‌లో బెస్ట్ ఎయిర్ కూలర్లు ఇవే..!**

వేసవి కాలం రావడంతో పెరిగిన ఎండలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మార్చి నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. చల్లని గాలి కోసం ప్రజలు అల్లాడిపోతున్నారు. వేసవి వచ్చిందంటే ఏసీలకు, ఎయిర్ కూలర్లకు ఎంతో డిమాండ్ ఉంటుంది. సంపన్నులు ఏసీలను కొనుగోలు చేసినా, సామాన్య ప్రజలందరూ ఎయిర్ కూలర్ల వైపు చూస్తారు. ప్రస్తుతం వివిధ బ్రాండ్లకు చెందిన ఎయిర్ కూలర్లు అనేక రకాల ప్రత్యేకతలతో అందుబాటులోకి వచ్చాయి. ఏసీలకు ఏమాత్రం తీసుపోని విధంగా పనిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ లో అత్యంత తగ్గింపు ధరలకే బెస్ట్ ఎయిర్ కూలర్లు అందుబాటులో ఉన్నాయి. వాటి ప్రత్యేకతలు, ధరల వివరాలు తెలుసుకుందాం. చిన్న పరిమాణం కలిగిన స్థలాలలో వినియోగించుకోవడానికి బజాజ్ డీఎంహెచ్ 65 నియో 65 లీటర్ల ఎయిర్ కూలర్ బాగుంటుంది. దీనిలో యాంటీ మైక్రోబయల్ కూలింగ్ ప్యాడ్లు చక్కని చల్లదనాన్ని అందిస్తాయి. తాజా, సూక్ష్మ క్రిములు లేని స్వచ్ఛమైన గాలిని ప్రసరిస్తాయి. గది చల్లగా ఉండడంతో పాటు అలర్జీ కారకాలను అరికడతాయి. మూడు రకాల స్పీడ్ మోడ్ లతో గాలి వేగాన్ని నియంత్రించుకోవచ్చు. అదనపు చల్లదనం కోసం ఐస్ చాంబర్ వినియోగించుకోవచ్చు. 60 లీటర్ల ట్యాంకు కెపాసిటీ కలిగిన ఈ కూలర్ ను అమెజాన్ లో రూ.10,299కు కొనుగోలు చేయవచ్చు. బజాజ్ డీఎంహెచ్ 90 నియో డెసర్ట్ కూలర్ లో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. తక్కువ నీటిని ఉపయోగించుకుని ఎక్కువ చల్లదనాన్నిఅందిస్తుంది. దీనిలోని టర్బో ఫ్యాన్ టెక్నాలజీతో గదిలోని అన్ని మూలలకు చల్లని గాలి ప్రసరిస్తుంది. అలాగే యాంటీ బ్యాక్టీరియల్ ప్యాడ్ లు బ్యాక్టీరియాను అడ్డుకుని స్వచ్ఛమైన గాలిని అందిస్తాయి. నీటిస్థాయిని పర్యవేక్షించడానికి ఆటో నీటి స్థాయి సూచిక ఉపయోగపడుతుంది. దీనిలోని డ్యూరామెరైన్ పంప్ కు రెండేళ్ల వారంటీ కూడా ఉంది. సుమారు 85 లీటర్ల ట్యాంక్ కెపాసిటీ కలిగిన బజాజ్ ఎయిర్ కూలర్ ను రూ.10,999కు అమెజాన్ లో కొనుగోలు చేయవచ్చు.



క్రాంప్టన్ ఆప్టిమస్ 100 లీటర్ల డెజర్ట్ ఎయిర్ కూలర్ తో ప్రతి రోజూ నీటిని నింపే పనికి స్వస్తి పలకవచ్చు. అస్తమాను రీఫిల్లింగ్ చేసే అవసరం లేకుండానే చల్లని గాలిని ఆస్వాదించవచ్చు. దీనిలోని ఎవర్ లాస్ట్ పంప్ టెక్నాలజీతో కూలర్ పనితీరు చాలా మెరుగ్గా ఉంటుంది. వేగవంతమైన గాలి, నాలుగు మార్గాల్లో ప్రసరణ, మూడు స్పీడ్ సెట్టింగ్, చల్లని గాలిని అందించే ప్యాడ్లు అదనపు, ఆటో ఫిల్ ఫీచర్ల, ఐస్ చాంబర్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. మధ్యస్తం నుంచి పెద్ద సైజు గదులకు చాలా బాగుంటుంది. అమెజాన్ లో రూ.16,499కి ఈ ఎయిర్ కూలర్ అందుబాటులో ఉంది. వేసవి కాలంలో మంచి చల్లదనాన్ని అందించే కూలర్లలో క్రాంప్టన్ ఓజోన్ రాయల్ ఒకటి. దీనిలోని ఎవర్ లాస్ట్ పంప్ టెక్నాలజీ తో పనితీరు బ్రహ్మాండంగా ఉంటుంది. పెద్ద గదులలో వినియోగించుకోవడానికి వీలుగా ఉంటుంది. మరింత చల్లని గాలిని పొందాలంటే వెనుక ఉన్న ఐస్ చాంబర్ ను ఉపయోగించుకోవచ్చు. దుమ్ము, కీటకాలను దూరంగా ఉండడంతో పాటు పూర్తిగా మడత పెట్టగల లైవర్లతో మన్నిక, శుభ్రత మరింత మెరుగ్గా ఉంటుంది. వైడ్ యాంగిల్ ఎయిర్ డిఫెక్షన్ దీనికి అదనపు ప్రత్యేకత. 75 లీటర్ల వాటర్ ట్యాంక్ కెపాసిటీ కలిగిన ఈ ఎయిర్ కూలర్ ను అమెజాన్ లో రూ.9,999కు కొనుగోలు చేయవచ్చు. తక్కువ నీటిని వినియోగించుకునే కూలర్లలో ఓరియంట్ డ్యూరాచిల్ ఎయిర్ కూలర్ ముందు వరుసలో ఉంటుంది. దీనిలోని డెన్సెస్ట్ హనీకంబ్ ప్యాడ్ లు నీటిని చాలా తక్కువ వినియోగించుకుంటాయి. దుమ్ము, కీటకాలను దూరంగా ఉంచడంతో పాటు పరిశుభ్రతను కాపాడుకోవడానికి లౌవర్లు ఉపయోగపడతాయి. అలాగే ఐస్ చాంబర్ తో అదనపు చల్లదనం పొందవచ్చు. మూడు స్పీడ్ ఎంపికలతో సరిపడిన విధంగా గాలిని సర్దుబాటు చేసుకోవచ్చు. 40 లీటర్ల ట్యాంకు కెపాసిటీ కలిగిన ఓరియంట్ కూలర్ .. అమెజాన్ లో రూ.6,099కు అందుబాటులో ఉంది.

## కార్పొరేషన్ పరిధిలో.. పలు అక్రమ నిర్మాణాల కూల్చివేత

- పేదల ఇళ్లపై పోలీసుల పహారాతో రెవెన్యూ అధికారుల జులుం
- పేదల బతుకులపైనే మీ ప్రతాపమా..? అని బాధితుల ఆవేదన
- ఆదుకోవాలని వేడుకోలు





**జవహర్‌నగర్, మార్చి 29 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు సర్వే నెంబర్లలోని అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు పోలీసుల సహాయంతో శనివారం కూల్చివేతలు చేపట్టారు. పలు నిరసనల మధ్య గరీబోళ్ల అహకారాల మధ్య రెవెన్యూ అధికారులు, కూల్చివేతలు చేపట్టగా అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా బాధితులు విలేకరులతో తమ గోడును వెల్లబోసుకుంటూ , రెవెన్యూ అధికారులు పోలీసులతో వాగ్వివాదానికి దిగుతూ సారు మా గరీబోళ్ల ఇళ్లను కూల్చితే ఏమొస్తది? కూలీ నాలి చేసి పస్తులుండి చిన్న రేకుల నిర్మించుకొని జీవిద్దాము అనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మా పేదల పైన ఉగ్రరూపం చూపడం ఏం పని బాధితులు నిలదీశారు. రెక్కల కష్టంతో పనిచేసి నాలుగు గోడల తో రేకులు వేసుకొని చంటి పిల్లలతో పాములు దోమల మధ్య నివసిస్తుంటే ప్రభుత్వం మాపై దయ చూపకుండా నిలువ నీడ లేకుండా చేయడం ఇందరమ్మ రాజ్యానికి చెల్లుతుందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలు సంతోషంగా బతుకుతారని అనుకుంటే కేంద్ర రాష్ట్ర పోలీసు బలగాలతో రెవెన్యూ యంత్రాంగం పేదలను బతకనీయకుండా చేస్తుందని అయ్యా పెద్ద సారు జవహర్ నగర్ లో పేదలపై జరుగుతున్న అన్యాయాన్ని చూడాలంటూ బాధితులు మొరపెట్టుకున్నారు. సుచరిత ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు అక్రమ కట్టడాలపై రెవెన్యూ పోలీస్ సిబ్బంది సహాయంతో శనివారం కూల్చివేతల చేపట్టారు. కార్పొరేషన్ లోని అంబేద్కర్ నగర్, బిజెపి నగర్, లక్ష్మీనరసింహస్వామి కమాన్ ఎదురుగా నిర్మించిన కట్టడాలపై అక్రమం అంటూ పోలీసులతో ఇళ్లల్లో ఉన్న మహిళలను సామాన్లను బయటకు లాగి కూల్చివేస్తుండడంతో మహిళలు బోరున విలపించారు. అంబేద్కర్ నగర్, బి జె ఆర్ నగర్లో ఇళ్ల మధ్యన ఉన్న రేకుల ఇంటిని కూలగొట్టి స్లాబ్ వేసుకుందామని పిల్లర్లు వేయగా నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడంతో ఐదు లక్షల మేర నష్టపోయామంటూ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. జవహర్ నగర్ లో 20 ఏళ్ల నుంచి నివసిస్తూ ఇంటి నల్లా టాక్సీలు ప్రభుత్వానికి చెల్లిస్తుంటే మా ఇంటిని ఎలా కులగోడతారు అంటూ రెవెన్యూ యంత్రాంగానికి బాధితులు ప్రశ్నలు సంధించారు. చిన్న పిల్లలు ఉన్నారు ఇలా కూల్చుతూ ఉంటే మేం ఎలా బతకాలి అంటూ పోలీసులను ప్రాధేయపడినా వినకుండా మహిళలను లాకెళ్లి ఇంటిని కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీరేంద్ర సాయి, సిబ్బంది రవి, సాయి, కాన్సిరాం, నరసయ్య, రమేష్, పోలీసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అల్వాల్, మార్చి 29 (నినాదం న్యూస్)**
తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించారు. మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని సఫిల్‌గూడా చౌరస్తాలోని శనివారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, టీడీపీ జెండా ఎగుర వేసి, కేకు కట్ చేసి టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఒక పండుగ లాగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధికార ప్రతినిధి తిరుమల తిరుపతి దేవస్థానం మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ కందికంటి అశోక్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. మౌలాలిగాంధీ నగర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి జెండా ఎగురవేయడం, మల్కాజిగిరి చౌరస్తాలో టీడీపీ జెండా ఎగుర ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి అసెంబ్లీ మాజీ కోఆర్డినేటర్లు ప్రస్తుత అడహాక్ కమిటీ మెంబర్స్ వగ్గు చంద్రశేఖర్ రావు, కారణం గోపి, పిట్ల రామకృష్ణ ముదిరాజ్, బిగుళ్ల శ్రీనివాస్, ఉప్పల్ ప్రకాష్, రమేష్, నాగమణి, లలిత చౌదరి, సుధాకర్, సుమన్, శ్రీనివాస్, భాస్కర చారి, సుందర్, సుబ్బారావు పాల్గొన్నారు.

## అధికారులు జవాబుదారి తనంతో పనిచేయాలి

- ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా స్థల ఎంపిక
- ఉగాది నుండి రేషన్‌కార్డుదారులకు ఉచితంగా సన్నబియ్యం సరఫరా
- తహసీల్దార్ కార్యాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు



**మంథని, మార్చి 29(నినాదం న్యూస్):** చట్టానికి లోబడి అధికారులంతా జవాబు దారి తనంతో పని చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి కమాన్ పూర్ మండలంలో 50 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో వ్యయంతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగామంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే కార్యాలయాల నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం చేపడుతుందని ఆయన తెలిపారు. కమాన్ పూర్, రామగిరి మండల కేంద్రాలలో తహసిల్దార్ కార్యాలయం భవనం, మంథని డివిజన్ కేంద్రంలో సమీకృత అధికారుల సముదాయం, నూతన ఆర్డిఓ కార్యాలయ నిర్మాణం చేపట్టామని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో మాత్రమే ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఉన్న సమస్యలను చట్ట ప్రకారం పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులలో జవాబుదారితనం తీసుకుని రావడానికి చర్యలు చేపట్టామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థ వల్ల జరిగిన నష్టాలను భూ భారతి చట్టంతో పూడ్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని అన్నారు. మండల కేంద్రాలలో కూడా కార్యాలయాలు అంతా ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా అనువైన స్థలాలను ఎంపిక చేయాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. కుమార్ పూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కార్యాచరణ చేపడతామని, దీనికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మంత్రి కోరారు. షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. పాఠకుల కోసం ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం నిర్మిస్తామని అందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి సూచించారు.ప్రభుత్వం కల్పించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ప్రతి రోజూ కమాన్ పూర్ మండలంలో వేలాది మహిళలు వినియోగించు కుంటున్నారని అన్నారు. మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. రైతులకు 2 లక్షల రుణ మాఫీ, 500 రూపాయల బోనస్ అందించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేయనున్నామని అన్నారు. రైతులకు ఒక గింజ కూడా తాలు కట్ చేయకుండా మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నేడు కమాన్ పూర్ మండలం తో పాటు రామగిరి, ముత్తారం మండలాల్లో కూడా నూతన తహసిల్దార్ కార్యాల భవనాలను నిర్మిస్తున్నామని , మంథని లో డివిజన్ కు సంబంధించిన అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండే విధంగా సమీకృత కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామఅన్నారు. అనంతరం కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రామగిరి మండలంలో 65 లక్షలతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు, 67 లక్షలతో చేపట్టిన కస్తూర్బా గాంధీ విద్యాలయానికి అప్రోచ్ రోడ్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద 4.5 కోట్ల డి.ఎం.ఎఫ్.టి నిధులతో చేపట్టిన సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు, 30 లక్షలతో చేపట్టిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు రిన్నోవేషన్ పనులకు, 35 లక్షలతో చేపట్టిన ముత్తారం కస్తూర్బా గాంధీ విద్యాలయ అభివృద్ధి పనులకు, 80 లక్షలతో చేపట్టిన ముత్తారం మోడల్ స్కూల్ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ లు కే చక్రవర్తి ఈ ఈ పి పి ర్.గిరీష్ బాబు, డి ఈ.నవీన్ కుమార్ సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## అమ్మడి అందాలు అదుర్స్

తెలుగులో చేసింది ఒక్కసినిమానే అయినా..



**తాన్య రవిచంద్రన్...** తెలుగు సినీప్రియులకు పరిచయం అవసరంలేని హీరోయిన్. ఉదయనిధి నటించిన నెంజుక్కు నీది చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత ఆయన శిబిరాజ్ 'మాయోన్' , రవి మోహన్ 'అకిలన్' చిత్రాలలో నటించింది. ఇటీవలే అర్జున్ దాస్ ప్రధాన పాత్రలో నటించిన రసవాడి చిత్రంతో అడియన్స్ ముందుకు వచ్చింది. ప్రస్తుతం అరుణ్ విజయ్ నటిస్తున్న రెట్ట తల చిత్రీకరణలో బిజీగా ఉంది. తమిళంలో వరుస సినిమాలతో బిజీగా ఉన్న తాన్య.. ఇప్పుడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెటిజన్స్ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. లెహంగాలో మైండ్ బ్లాంక్ చేస్తోంది తాన్య. లెహంగాలో ట్రెడిషనల్ టచ్ ఇస్తూనే గ్లామర్ పోజులతో మతిపోగొట్టేస్తుంది తాన్య. నిషా కళ్లతో తాన్య మరింత గార్జియస్ గా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. మెగాస్టార్ చిరంజీవి నటించిన గాడ్ ఫాదర్ చిత్రంలో కనిపించింది తాన్య రవిచంద్రన్. ఇందులో చిరు, నయనతార చెల్లి పాత్రలో నటించింది. ఈ సినిమా తర్వాత తెలుగులో ఈ అమ్మడుకు అంతగా అవకాశాలు రాలేదు.

## వరుస సినిమాలతో కీర్తిసురేష్ బిజీబిజీ



భోళా శంకర్ వచ్చి రెండేళ్లు కావొస్తుంది.. ఇప్పటి వరకు మరో తెలుగు సినిమా సైన్ చేయలేదు కీర్తి సురేష్. దానికి ముందు దసరాలో నానితో నటించారీమే. ఈ సినిమాలో వెన్నెల పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ తర్వాత ఆఫర్స్ కూడా బాగానే వచ్చాయి. కానీ తమిళం, హిందీపైనే ఎక్కువగా ఫోకస్ చేసారు కీర్తి. తాజాగా మళ్లీ ఈమె చూపులు టాలీవుడ్‌పై పడుతున్నాయి. కీర్తి సురేష్ ఓకే అనాలే గానీ తెలుగులో ఈమెకు అవకాశాల కొరత ఎప్పుడూ రాలేదు. కాకపోతే చాలా సెలెక్టివ్‌గా కథలు ఎంచుకుంటారు కీర్తి. పైగా పెళ్లి హడావిడి, బాలీవుడ్ డెబ్యూ ఇవన్నీ ఉండేసరికి తెలియకుండానే తెలుగులో భారీ బ్రేక్ వచ్చేసింది. దీన్ని ఒకేసారి తీర్చేయాలని చూస్తున్నారు ఈ బ్యూటీ. అందుకే రెండు తెలుగు సినిమాలు సైన్ చేసినట్లు తెలుస్తుంది. కీర్తి సురేష్ నటిస్తున్న రివాల్వర్ రీటా, కన్నివేది త్వరలోనే విడుదల కానున్నాయి. వీటితో పాటు మలయాళంలో టొవినో థామస్‌తో ఓ సినిమా చేస్తున్నారు. అలాగే హిందీలో రణ్‌బీర్ కపూర్ సినిమాలోనూ ఆఫర్ వచ్చినట్లు టాక్. ఇవన్నీ ఉండగానే.. తాజాగా తెలుగులో నితిన్, విజయ్ దేవరకొండ సినిమాల్లో కీర్తికి ఆఫర్ వచ్చినట్లు తెలుస్తుంది. నితిన్ హీరోగా వేణు తెరకెక్కించబోయే ఎల్లమ్మ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుంది. అలాగే విజయ్ దేవరకొండ, రవికిరణ్ కోలా రౌడీ జనార్ధనలోనూ ఈ భామే హీరోయిన్. ఈ రెండూ దిల్ రాజే నిర్మించబోతున్నారు. గతంలో ఇదే బ్యానర్‌లో నేను లోకల్ చేసారు కీర్తి. మొత్తానికి కాస్త గ్యాప్ ఇచ్చినా.. ఒకేసారి రెండు క్రేజీ ప్రాజెక్ట్‌లతో రాబోతున్నారు ఈ బ్యూటీ.



## ఎప్పుడు కాంట్రవర్సీలతో.. సినిమా హిట్ అవ్వదు – సల్మాన్‌ఖాన్

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ప్రస్తుతం తన సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా గడుపుతున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సికందర్ ఒకటి. కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుండగా.. ఈ చిత్రంలో సత్యరాజ్ విలన్‌గా నటిస్తున్నాడు. రంజాన్ కానుకగా మార్చి 30న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో భాగంగా మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు. ఒక ఇంటర్వ్యూలో భాగంగా.. ఈ సినిమా కాంట్రవర్సీ అవుతుందన్న ప్రశ్నకు సల్మాన్ సమాధానమిస్తూ.. తాను కాంట్రవర్సీలకు దూరంగా ఉంటున్నట్లు తెలిపాడు. నా జీవితంలో చాలా కాంట్రవర్సీలను ఎదుర్కొన్నాను. ఇకపై ఎటువంటి వివాదం అవసరం లేదు. నా జీవితంలో ఇప్పటికే చాలా వివాదాలను చూశాను. ఇకనుంచైన ఈ జీవితంలో వివాదాలు లేకుండా ఉండాలని కోరుకుంటున్నా. అలాగే కాంట్రవర్సీలతో ఏ సినిమా కూడా హిట్ అవ్వదంటూ సల్మాన్ చెప్పుకోచ్చాడు.

## రిలేషన్‌ను కాపాడుకోవడం ఎంతో కష్టం : విజయ్‌వర్మ



మొన్నటివరకు ప్రేమపక్షుల్లా విహరించిన మిల్కీ బ్యూటీ తమన్నా, నటుడు విజయ్ వర్మ రిలేషన్‌కి పులిస్టాప్ పడిందని కొద్ది రోజులుగా జోరుగా చర్చ నడుస్తుంది. ఇక వారిద్దరు కలిసి ఉండలేరని, ఎవరి దారులు వారు చూసుకున్నారంటూ కూడా ప్రచారం జరిగింది. ఈ సమయంలో విజయ్ వర్మ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రిలేషన్‌షిప్‌ను కాపాడుకోవడం ఎంతో కష్టమైన పని. దాన్ని ఐస్‌క్రీమ్ తిన్నట్లుగా ఆస్వాదించాలి. అప్పుడే సంతోషంగా ఉంటాము. సంతోషాన్ని కాదు బాధ, కోపం, చిరాకు.. ఇలా ప్రతి అంశాన్ని స్వీకరిస్తూ ముందుకుపోతేనే జీవితం బాగుంటుంది. మరోవైపు ఒక బంధాన్ని సంతోషంగా మార్చుకొనే సమయంలో ఎలాంటి పరిస్థితులనైనా స్వీకరించాల్సి ఉంటుందని విజయ్ వర్మ అన్నారు. ఇటీవల తమన్నా-విజయ్ వర్మ బ్రేకప్‌కి సంబంధించి కూడా అనేక ప్రచారాలు నడిచాయి. ఆ సమయంలో ఓ వేదికపై తమన్నా ప్రేమ గురించి మాట్లాడారు. నిస్వార్థమైన ప్రేమను నేను నమ్ముతాను. ప్రేమను ఎప్పుడైతే వ్యాపార లావాదేవీగా చూడటం మొదలుపెడతామో అప్పుడే సమస్యలు ఉత్పన్నమవుతాయి అని ఓపెన్‌గా చెప్పుకొచ్చింది. తాను రిలేషన్‌లో ఉన్నప్పుడు కన్నా లేనప్పుడే చాలా ఆనందంగా ఉన్నాను. భాగస్వామి విషయంలో జాగ్రత్తగా లేకపోతే ఇబ్బందులు తప్పవు అని కూడా తమన్నా హెచ్చరించింది. విజయ్ వర్మ, తమన్నా దాదాపు రెండేళ్లు చెట్టాపట్టాలేసుకుని తిరిగారు. కాని ఇటీవల తమన్నా, వర్మలు జంటగా కనిపించడమే లేదు. ఏ కార్యక్రమానికైనా విడివిడిగానే హాజరవుతుండడంతో అందరిలో అనేక అనుమానాలు కలిగాయి. ఈ మధ్య రవీనా టాండన్ నివాసంలో జరిగిన హోలీ వేడుకల్లోనూ తమన్నా ఒంటరిగానే పాల్గొన్నారు. విజయ్ వర్మ సపరేట్‌గా వచ్చారు. సెలబ్రేషన్స్ కూడా విడివిడిగానే జరుపుకున్నారు. ఇక 2023లో విడుదలైన 'లస్ట్ స్టోరీస్ 2'లో తమన్నా, విజయ్ వర్మ నటించారు. ఈ సిరీస్ చిత్రీకరణ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. అప్పటి నుండి ఇద్దరు చాలా అన్యోన్యంగా ఉంటూ కలిసి తిరిగారు. కాని ఈ మధ్య మాత్రం ఎక్కడా ఇద్దరు కలిసున్న ఫొటోలు కూడా లేవు. దీంతో ఈ జంట నిజంగా విడిపోయారని ప్రచారం మొదలైంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741